JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రభాత జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి । శనివారం 10-01-2026
Medchal - Malkajgiri | Saturday 10-01-2026
Follow: jayabherinews
సంపుటి : 02 । సంచిక : 225
పేజీలు : 8 । వెల : 5
Vol. 02 | Issue 225 | Pages : 8 | ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889 call me
jayabheripaper@gmail.com


2 లో

తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా, పొరుగు రాష్ట్రాలతో సత్సంబంధాలను కొనసాగిస్తూనే పెండింగ్ సమస్యలను పరిష్కరించుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రావిర్యాల ఈసిటీలో సుజెన్ మెడికేర్ ఫ్లూయిడ్స్ యూనిట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయన, జల వివాదాలు మరియు అంతరాష్ట్ర కనెక్టివిటీపై కీలక వ్యాఖ్యలు చేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జలవివాదాలపై ముఖ్యమంత్రి సూటిగా స్పందించారు. నీళ్ల విషయంలో రాజకీయ లబ్ధిని చూడటం మానుకోవాలి. మాకు పొరుగు రాష్ట్రాలతో పంచాయితీలు పెట్టుకోవడం కంటే సమస్యల పరిష్కారమే ముఖ్యం అని ఆయన అన్నారు.

## పంచాయతీ కావాలా..!
# నీళ్లు కావాలా..!


### ఏపీతో చర్చలకు రెడీ.. క్లారిటీ ఇచ్చిన రేవంత్

*నదీ జలాల విషయంలో పక్క రాష్ట్రాలతో వివాదాలు కోరుకోవడం లేదని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నదీ జలాలకు సంబంధించి పంచాయతీ కావాలా..! నీళ్లు కావాలా..! అని అడిగితే తెలంగాణ రాష్ట్రానికి నీళ్లు కావాలని కోరుకుంటామని చెప్పారు.*

**జయభేరి, హైదరాబాద్, జనవరి 9 :**

నదీ జలాలపై రాజకీయ ప్రయోజనం పొందాలని ప్రభుత్వం భావించడం లేదని, రాజకీయాలకు అతీతంగా చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాలలోని ఈసిటీలో నెలకొల్పిన SuzenMedicare ఫ్లూయిడ్స్ తయారీ యూనిట్ ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో తెలంగాణ జల వివాదాలను ప్రస్తావించారు. "పక్క రాష్ట్రాలతో తెలంగాణ వివాదాలను కోరుకోవడం లేదు. న్యాయస్థానాల ముందుకు లేదా మరెవరి వద్దనో పంచాయతీ పెట్టుకునే కన్నా సమస్యపై కూర్చొని చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి. నీటి వివాదాల విషయంలో తెలంగాణ శాశ్వత పరిష్కారం కోరుకుంటోంది. అభివృద్ధి సాధించాలంటే పక్క రాష్ట్రాల సహకారం, సయోధ్య ఉండాలి. రాజకీయాలకు అతీతంగా పరిష్కారం కోసం అందరూ సహకరించాలి.." అని పక్క రాష్ట్ర ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.

# పురపోరుకు అంతా రెడీ



2 లో

- రాష్ట్రంలో 117 మున్సిపాలిటీలకు ఈనెల 20లోగా నోటిఫికేషన్
- తెలొంగాణలోని 117 మునిసిపాలిటీలు, 6 మునిసిపల్ కార్పొరేషన్లలో వార్డుల వారీగా ఓటర్ల జాబితా తయారీని షెడ్యూల్ ప్రకారం సిద్ధం

**జయభేరి, హైదరాబాద్ జనవరి 9 :**

రాష్ట్రంలోమున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేయనుంది. సంక్రాంతి పండుగకు మూడు రోజులు ముందుగానే ప్రకటించే అవకాశం ఉంది. నేడు రాజకీయ పార్టీలతో తెలంగాణ ఎన్నికల అధికారి భేటీ కానున్నారక. స్థానిక సంస్థల ఏర్పాట్లపై ఎస్ఈసీ చర్చించనుంది. రాష్ట్రంలో 117 మున్సిపాలిటీలకు ఈనెల 20లోగా నోటిఫికేషన్ వెలువడే అవకాశముందని తెలిసింది. తెలొంగాణలోని 117 మునిసిపాలిటీలు, 6 మునిసిపల్ కార్పొరేషన్లలో వార్డుల వారీగా ఓటర్ల జాబితా తయారీని షెడ్యూల్ ప్రకారం సిద్ధంచేస్తోంది. ఈనెల 12న రాష్ట్రవ్యాప్తంగా అన్ని మునిసిపాలిటీలు, కార్పొరేషన్‌ల పరిధిలో వార్డుల వారీగా తుది ఓటరు జాబితాను విడుదల చేయనున్నారు. మున్సిపాలిటీల్లో ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని, కార్యదర్శి మంద్ మకరంద్ అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మునిసిపాలిటీలు, కార్పొరేషన్ల కమిషనర్లతో బుధవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తిచేయాలని కమిషనర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎప్పుడైనా మున్సిపాలిటీకి సంబంధించిన నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశముంది. ఇటీవల పంచాయతీ ఎన్నికలను మూడు దఫాలుగా సజావుగా నిర్వహించిన నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికలను కూడా మూడు దశల్లో నిర్వహించాలని నిర్ణయించారు.

# పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు


2 లో

- జనవరి 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు
- ఈ సారి ఫిబ్రవరి 1న ఆదివారం రావడం, ఆ రోజు సెలవు దినం కావడంతో బడ్జెట్ ప్రవేశ పెడతారా..? లేదా?
- 2016లో తొలిసారి అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ వార్షిక బడ్జెట్ను ఆదివారమే ప్రవేశ పెట్టారు

**జయభేరి, న్యూఢిల్లీ, జనవరి 9 :**

వచ్చే ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ప్రవేశపె ట్టేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో జనవరి 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభంకానున్నాయి. తొలిరోజు పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ప్రసంగిస్తారు. ఫిబ్రవరి 1న 2026, 27 వార్షిక బడ్జెట్ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెడతారు. అయితే ఈ సారి ఫిబ్రవరి 1 ఆదివారం రావడంతో బడ్జెట్ను ప్రవేశపెడతారా లేదా అనే సందేహాలు తలెత్తుతున్న క్రమంలో ఇప్పుడు సర్వత్రా చర్చ నడుస్తోంది. మరోపక్క ప్రభుత్వం ప్రవేశపెట్టే ఈ బడ్జెట్పై మధ్య తరగతి ప్రజలు, రైతులు, యువత? కోటి ఆశలు పెట్టుకు న్నారు. ఏటా ఫిబ్రవరి 1న బడ్జెట్ను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. 2017 నుంచి ఇదే సంప్రదాయం కొనసాగుతోంది.

# బిట్స్ పిలానిలో గ్లోబల్ మీట్ ను ప్రారంభించిన గవర్నర్



**జయభేరి, హైదరాబాద్ :**

నూతన ఆవిష్కరణలు చేసే వారు ఒక చోట చేరి తమ ఆలోచనలను పంచుకుంటే అద్భుతాలు సృష్టించవచ్చని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. మేడ్చల్ జిల్లా శామీర్ పేట లోని బిట్స్ పిలాని క్యాంపస్ లో రెండు రోజుల పాటు జరిగే గ్లోబల్ మీట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మూడు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే 69 ఎడిషన్ గ్లోబల్ మీట్ లో ప్రపంచ దేశాల నుంచి 60మంది కంపెనీల సీఈవో, సీవోవోలు, ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. బిట్స్ పిలానిలో ఈ సదస్సు ఏర్పాటు చేయడంతో విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుంది. సమ్మిట్ ద్వారా నూతన ఆవిష్కరణలు చేసే వారికి చక్కటి వేదిక అవుతుంది. ఆవిష్కరణలు చేసే వారికి చక్కటి వేదికగా మారి వసతులు, ఫండింగ్ చేసే అవకాశం ఉంది. ఆవిష్కరణలకు తోడు కావాల్సిన మానవ వనరులను కూడా సమకూర్చి మరింత ప్రోత్సహించేందుకు సమ్మిట్ ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు.


2 లో

# జగడాలకు ఏపీ దూరం

- నీళ్లు కావాలా? గొడవలు కావాలా? అని అడిగితే.. కొంతమంది నీళ్లు వద్దు మాకు గొడవలే కావాలని కోరుకుంటున్నారు అని ఆయన పరోక్షంగా ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు.
- ప్రజల అవసరాలను తీర్చే ప్రాజెక్టులు శాస్త్రీయంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. నాకు గొడవలు ముఖ్యం కాదు, తెలుగు జాతి అభివృద్ధి ముఖ్యం అని చంద్రబాబు స్పష్టం చేశారు.

**జయభేరి, కాకినాడ, జనవరి 9**

తెలుగు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలు, ప్రాజెక్టుల విషయంలో నెలకొన్న వివాదాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టతనిచ్చారు. అనవసరంగా తెలుగు జాతి మధ్య విద్వేషాలు పెంచే ప్రయత్నాలు ఎవరూ చేయవద్దని ఆయన హితవు పలికారు. తనకు రాజకీయం కంటే తెలుగు ప్రజల బాధ్యత, వారి ప్రయోజనాలే ముఖ్యమని ఆయన తేల్చి చెప్పారు. తూర్పుగోదావరి జిల్లా రాయవరంలో శుక్రవారం నిర్వహించిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాలపై, రాష్ట్ర ప్రయోజనాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. నీటి విషయంలో కొందరు కావాలనే రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. నీళ్లు కావాలా? గొడవలు కావాలా? అని అడిగితే.. కొంతమంది నీళ్లు వద్దు మాకు గొడవలే కావాలని కోరుకుంటున్నారు అని ఆయన పరోక్షంగా ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలే తప్ప, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. రాయలసీమ

...మిగతాది 2 లో


# రాత్రికి రాత్రే..
# భూమి కబ్జా

- పోలీసుల అదుపులో 20 మంది మహిళలు, 12మంది పురుషులు

**జయభేరి, సంగారెడ్డి :**

రాత్రికి రాత్రే కోట్ల రూపాయల విలువ చేసే ప్రైవేటు భూమిని కబ్జా చేసేందుకు 200 మంది గుర్తు తెలియని వ్యక్తులు వాహనాల్లో వచ్చి చెట్లను, ప్రహరీ గోడను తొలగించి కంచె వేసేందుకు ప్రయత్నించారు. సెక్యూరిటీ గార్డులను కిడ్నాప్ చేసి, వాచ్ మెన్ దంపతులను చంపేస్తామని బెదిరించి దాడి చేశారు. సైబరాబాద్ పరిధిలోని సంగారెడ్డి జిల్లా కొల్లూరులో తొమ్మిది ఎకరాలకు

...మిగతాది 2 లో



▶▶ మొదటిపేజీ తరువాయి

## పంచాయతీ కావాలా..! నీళ్లు కావాలా..!

కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో మంజూరైన ప్రాజెక్టులకు అడ్డంకులు సృష్టించరాదని ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేశారు. జల వివాదాలపై శాశ్వత పరిష్కారం, రాష్ట్ర ప్రయోజనాలపై వివాదాలను కోరుకోవడం లేదని, సమస్యల పరిష్కారం కోసం సహకరించాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో మంజూరైన పాలమూరు - రంగారెడ్డి, కల్వకుర్తి, డిండి, ఎస్ఎల్బీసీ, బీమా, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులకు ఆంధ్రప్రదేశ్ అభ్యంతరాల వల్ల పర్యావరణం, సీడబ్ల్యూసీ నుంచి సమస్యలు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన నిధులు, అనుమతులు కూడా రావడం లేదని, తద్వారా రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని చెప్పారు. రాజకీయ ప్రయోజనాలకన్నా ప్రజలు, రైతుల ప్రయోజనాల కోసం ఆలోచన చేస్తున్నామని, పరస్పర సహకారం అవసరమని అన్నారు.

పోర్టు కనెక్టివిటీ లేని తెలంగాణకు మచిలీపట్నం పోర్టుతో కనెక్టివిటీ కోసం 12 లేన్ల గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ వే, రైల్వే కనెక్టివిటీతో సహా అనుమతి అడిగామని, ఆ కనెక్టివిటీని అభివృద్ధి చేయాలంటే పక్క రాష్ట్రం సహకారం అవసరమని చెప్పారు. అలాగే, ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధి చెందాలంటే తెలంగాణ సహకారం అవసరం ఉంటుందని, పరస్పరం సహకరించుకుంటేనే సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలతో పరస్పర సహకారాన్ని మాత్రమే కోరుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రాలు ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో వెళ్లాలని, చర్చల ద్వారా సమస్యల సంపూర్ణ పరిష్కారం కోసం ముందుంటామని అన్నారు.

తెలంగాణ సమగ్రాభివృద్ధి కోసం రాష్ట్రాన్ని CURE, PURE, RARE మూడు భాగాలుగా అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశిస్తూ గ్లోబల్ సమ్మిట్ లో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ విడుదల చేశామని వివరించారు. తెలంగాణ ప్రపంచంలో జర్మనీ, జపాన్, సౌత్ కొరియా, న్యూయార్క్ లతో పోటీ పడాలని సంకల్పించామని, అందులో భాగంగానే యువ పారిశ్రామిక వేత్తలు ప్రారంభించే పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ప్రపంచ నగరాలతో పోటీ పడే విధంగా ఐటీ, ఫార్మా, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్, డేటా సెంటర్స్ వాటిల్లో పోటీ పడగలుగుతున్నాం. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలంటే ప్రైవేటు రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. రాష్ట్రం అభివృద్ధి సాధించడానికి పారిశ్రామిక, విద్యుత్, పర్యాటక, దేవాదాయ, వైద్య రంగాల్లో ప్రభుత్వం పాలసీలు తీసుకొచ్చిందని, విద్యా రంగంలోనూ సరికొత్త పాలసీని ప్రకటించబోతున్నాం.

పెట్టుబడులను ఆకర్షించడానికి పారదర్శకమైన ప్రణాళికలు రూపొందించాం. భారత్ ఫ్యూచర్ సిటీ వల్ల ఇక్కడి భూముల ధరలు పెరుగుతాయి. అభివృద్ధికి అందరూ సహకరించాలి. అందరి సహకారం ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుంది. 1995 నుంచి 2025 వరకు 30 ఏళ్ల నిరంతర శ్రమ వల్ల హైదరాబాద్ ప్రపంచ నగరాలతో పోటీ పడుతోందని ముఖ్యమంత్రి చెప్పారు. జర్మన్ సాంకేతిక పరిజ్ఞానంతో దక్షిణ భారత దేశంలోనే ఐవీ ఫ్లూయిడ్స్ తయారీకి సంబంధించి సంస్థను ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రశంసించారు.

## పురపోరుకు అంతా రెడీ

ఈనెల 12న అన్ని మునిసిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో ఓటర్ల తుది జాబితాను ప్రచురించాలని, 13న పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రచురణ.. ఆ వెంటనే 'టీపోల్' సాఫ్ట్‌వేర్‌లో అప్‌లోడ్ చేయాలని రాష్ట్ర ఎన్నికల అధికారులు సూచించారు.. 16న ఫొటోలతో కూడిన ఓటర్ల తుది జాబితాను పోలింగ్ కేంద్రాల వారీగా ప్రచురించాలని మున్సిపల్ అధికారులకు ఇప్పటికే ఆదేశాలు అందాయి. సంక్రాంతి పండగ ముగిసిన తర్వాత నోటిఫికేషన్ విడుదల చేసి ఫిబ్రవరి నెలాఖరుకు ఎన్నికలను పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం భావిస్తుంది. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నేడు జరిగే ప్రజాప్రతినిధుల సమావేశంలో స్పష్టత వచ్చే అవకాశముంది.

## పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

అయితే, ఈ సారి ఫిబ్రవరి 1న ఆదివారం రావడం, ఆ రోజు సెలవు దినం కావడంతో బడ్జెట్ ప్రవేశ పెడతారా..? లేదా? అనే దానిపై సందిగ్ధత నెలకొంది. ప్రభుత్వం బడ్జెట్ను ఫిబ్రవరి 2న ప్రవేశపెట్టొచ్చన్న అభిప్రా యాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ఈ అంశం ఆసక్తికరంగా మారింది. అయితే, దీనిపై కేబినెట్ కమిటీ నిర్ణయం తీసుకుం టుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. అయితే, వారాంతాల్లోబడ్జెట్ ప్రవేశపెట్టడం కొత్తే కాదు. 2016లో తొలిసారి అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ వార్షిక బడ్జెట్ను ఆదివారమే ప్రవేశపెట్టారు. ఆ తరువాత 2025లో కేంద్ర మంత్రి నిర్మలా సీతా రామన్ శనివారం బడ్జెట్ను ప్రవేశపెట్టారు. గతంలో ఆదివా రాల్లో పార్లమెంట్ సమావేశమైన సందర్భాలూ ఉన్నాయి. కరోనా సమయంలో (2020), అలాగే పార్లమెంట్ తొలి సమావేశం 60వ వార్షికోత్సవం సందర్భంగా 2012, మే13న ఆదివారం సభజరిగింది. ఈ లెక్కన పార్లమెంటరీ సంప్రదాయాలను అనుసరిస్తే, ఆదివారం కూడా బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం లేకపోలేదు.

## రాత్రికి రాత్రే.. భూమి కబ్జా

పైగా ప్రైవేటు భూమిని కబ్జా చేసేందుకు యత్నించారు. రాత్రి 9 గంటలకు 200 మంది జి. మాధవికి చెందిన సర్వే నంబర్ 192/ఆ9/అ లోని 5.12 గుంటల భూమి, చదలవాడ శ్రీనివాస్ కు చెందిన 4 ఎకరాలలో ఏషియన్ టింబర్ డిపో స్థలానికి చేరుకున్నారు.

మాధవికి చెందిన ప్రైవేటు భూమిలో ఉన్న టేకు చెట్లను, వెదురు చెట్లను నరికేసి కంటైనర్ ను ఏర్పాటు చేశారు. శ్రీనివాస్ కు చెందిన టింబర్ డిపో ప్రహరీ గోడను జేసీబీలతో తొలగించారు. రేలింగ్ పైపులు, నేమ్ బోర్డులతో డీసీఎం వ్యాను, ట్రాలీ ఆటో వాహనాలలో వచ్చారు. అక్కడే ఉన్న ముగ్గురు సెక్యూరిటీ గార్డులను కిడ్నాప్ చేసి నార్సింగి వద్ద వదిలిపెట్టారు. వాచ్ మెన్ రూంలోకి వెళ్లి దంపతులను చంపేస్తామని బెదిరిస్తూ దాడి చేశారు. సెక్యూరిటీ గార్డులోని ఓ వ్యక్తి ఫోన్ ద్వారా సూపర్ వైజర్ కు సమాచారం ఇవ్వడంతో కొల్లూరు పోలీసులకు సమాచారం ఇచ్చారు. రాత్రికి రాత్రే దాదాపు 20 మంది మహిళలు, 12 మంది పురుషులను కొల్లూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కొల్లూరు సీఐ గణేష్ పటేల్ ఘటన స్థలాన్ని పరిశీలించారు.

## జగడాలకు ఏపీ దూరం

లిఫ్ట్ ఇరిగేషన్ అంటూ ఓ వీరుడు బయలుదేరాడు అంటూ పరోక్షంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ప్రాజెక్టుల పేరిట విద్వేషాలు రెచ్చగొట్టడం వల్ల కలిగే ప్రయోజనం ఏమీ ఉండదని, కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజల అవసరాలను తీర్చే ప్రాజెక్టులు శాస్త్రీయంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. నాకు గొడవలు ముఖ్యం కాదు, తెలుగు జాతి అభివృద్ధి ముఖ్యం అని చంద్రబాబు స్పష్టం చేశారు. పొరుగు రాష్ట్రాలతో సమస్యలు ఉంటే కూర్చుని చర్చించుకోవాలని, అంతేకానీ ప్రజల మధ్య గోడలు కట్టేలా ప్రసంగాలు చేయకూడదని చెప్పారు. అభివృద్ధి విషయంలో రెండు రాష్ట్రాలు కలిసి ముందుకు సాగాలని, అప్పుడే తెలుగు జాతికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వస్తుందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లో రేవంత్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు.

పొరుగు రాష్ట్రాలతో సత్సంబంధాలను కొనసాగిస్తూనే పెండింగ్ సమస్యలను పరిష్కరించుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

నీళ్ల విషయంలో రాజకీయ లబ్ధిని చూడటం మానుకోవాలి. మాకు పొరుగు రాష్ట్రాలతో పంచాయితీలు పెట్టుకోవడం కంటే సమస్యల పరిష్కారమే ముఖ్యం అని ఆయన అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మంజూరైన తెలంగాణ ప్రాజెక్టులకు పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి అడ్డుపడవద్దని కోరారు. మీకు పంచాయితీలు కావాలా? నీళ్లు కావాలా? అని ఎవరైనా అడిగితే.. నాకు, నా తెలంగాణకు నీళ్లు మాత్రమే కావాలని చెబుతాను అని ఆయన పేర్కొన్నారు. వివాదాల కంటే శాశ్వత పరిష్కారాలకే మొగ్గు చూపుతామని స్పష్టం చేశారు.

# ఎక్కడ త్యాగం ఉంటుందో.. అక్కడ ప్రేమ ఉంటుంది...

**తెలంగాణ రాష్ట్రంలో తాజాగా పసిప్రాయంలో ప్రాణాలు వదిలిన ప్రేమ జంట ఈ సమాజానికి ఏం చెబుతుంది..!? చిన్నతనంలోనే ప్రేమ పేరుతో జీవితాలను బలి చేసుకుంటున్నా సందర్భాన్ని ఎలా చూడాలి..!? సినిమాల ప్రభావమ.? సీరియల్ ప్రభావమా..? కుటుంబంలో అవగాహన లోపమా..!? సున్నితమైన విషయాలపై "జయభేరి" సమగ్రంగా నిర్వహిస్తున్న కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ సమగ్ర విశ్లేషణ...**



**జయభేరి, హైదరాబాద్ :**

మన దేశంలో తరతరాల చరిత్ర చూసిన ప్రేమకు ఓ ప్రత్యేకమైన గౌరవ స్థానం కల్పించింది మన దేశం. లైలా మజ్ను పార్వతి దేవదాస్ ఇలాంటి చారిత్రాత్మక ప్రేమ గాధలు ఎన్నో ఈ సమాజానికి ఓ పవిత్ర ప్రేమను అందించాయి. చరిత్రపుటల్లో ప్రేమ కోసం త్యాగం చేసిన వీరులు తోపాటు అదే ప్రేమ కోసం జీవితాలను అంకితం చేసుకున్న ప్రేమ పావురాలు కూడా ఎన్నో మనం చరిత్రలో చదువుకున్నాం.. నాగరికత పెరుగుతున్న నేటి సమాజంలో శాస్త్రీయబద్ధంగా సాంకేతిక పరిజ్ఞానం విశ్రంకలాలుగా పరిణతి చెందుతున్న మానవ మేధస్సులోని ఆలోచనలు అదహపాతంలోకి వెళ్లిపోతున్నాయి. దీనికి ప్రత్యేక నిదర్శనమే ఈ మధ్య జరిగిన మైనర్ ప్రేమ జంట ఆత్మహత్య...

**చిన్నతనంలోనే ఈ ప్రేమ పుట్టడానికి ప్రధాన కారణాలేంటి.!?**

అమ్మాయి చదువుతున్నది ఏడవ తరగతి అబ్బాయి చదువుతున్నది తొమ్మిదవ తరగతి వీళ్లిద్దరి మధ్య తరగతి గదిలోనే ప్రేమ మొదలైంది. వ్యామోహమ? ప్రేమ? అది ఏమిటో తెలియని వయసు అది. కానీ ఒకరికి సంబంధించిన ఫోటోలు మరొకరు తమ పుస్తకాలలో భద్రపరచుకోవడం అలవాటుగా మారిపోయింది. తమ తమ ఇండ్లలో కూడా తల్లిదండ్రులు పిల్లల బుక్స్ లను ఎప్పటికప్పుడు పరిశీలించి చూడకపోవడం, పిల్లల అలవాట్లు ఆలోచనలు ఎలా పెడదోవ పడుతున్నాయో గమనించకపోవడం మొదలు కుటుంబంలో జరిగే ప్రధానం కారణం అని చెప్పక తప్పదు. ఇక తన తోటి ఉన్న స్నేహితులు వాళ్ళ ప్రవర్తన మాటలు చేతలు ఇలా ప్రతి ఒక్కటి కుటుంబ సంబంధించిన పెద్దవాళ్లే కాకుండా తోడ పుట్టిన వాళ్లు కూడా ఈ విషయంలో కల్పించుకొని ఎప్పటికప్పుడు జాగ్రత్తతో మెలగాల్సిన సమయం. కానీ అలా జరగకుండా వదిలేయడంతో చిన్నతనంలోనే వ్యామోహాన్ని పూర్తిగా బాల బాలికలు తమ తమ జీవితాలను బలి పెట్టుకుంటున్నారు.

ఇక తరగతి గదిలో కూడా ఉపాధ్యాయురాలు పిల్లలకు పాఠాలు చెప్పడమే విధిగా పెట్టుకుని వాళ్ళ ప్రవర్తనను వాళ్ళ అలవాట్లను గమనించకపోవడం పాఠశాలలో జరిగే రెండవ తప్పుగా భావించవచ్చు. నాలుగు గోడల మధ్య తరగతి గదిలో ఏం జరుగుతుందో గమనించని ఉపాధ్యాయుడు ఉపాధ్యాయురాలు సమాజానికి చెడు చేసిన వాళ్లే అవుతారు. పాఠశాలలో మా తప్పేమీ లేదు అని దబాయించిన వాస్తవానికి పిల్లలు ఎక్కువగా కలిసి ఉండేది పాఠశాల ఆవరణంలోనే.. అందుకని పాఠశాలలోని ఉపాధ్యాయులు అందరూ ఏ తరగతికి గదికి సంబంధించిన ఆ ఉపాధ్యాయురాలు ఉపాధ్యాయుడు కచ్చితంగా పిల్లలను గమనిస్తూ కఠిన చర్యలు తీసుకోవాలి. అలా తీసుకోకపోవడం ఒక తప్పుగా భావించవచ్చు. ఇక తోటి స్నేహితులు అన్ని తెలిసిన వారే అదొక గమ్మత్తైన అలవాటుగా అనుకొని ఒకరికొకరు ఉత్తర ప్రత్యుత్తరాలు అందించడానికి సహాయం చేయడం తరచు మనం గమనిస్తుంటాం. గతంలో ఇదే ప్రేమ వ్యవహారం పై ఎన్నో సినిమాల ప్రభావం కూడా యువతి యువకులపై బలంగా పడింది. పైగా ఇప్పుడు వస్తున్న ప్రేమ పాటలు ప్రేమ కథలు పూర్తిగా యువతను పెడదోవ పట్టించే విధానంలోనే సాహిత్య పరంగా పెడత్రోవ పడుతోంది. అలా అని చిత్రసీమను తక్కువగా చేస్తే వారి కోపం వస్తుందో ఏమో.. కానీ వారి వ్యాపారం కోసం వారు చేసే ఎక్స్ పోజ్ అంతా ఇంత కాదు. టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ ఆడదాన్ని అంగంగాన్ని ప్రదర్శిస్తే కాసులు కురుస్తాయి అన్న నిర్మాతల ఆలోచనలు వ్యాపార ధోరణికి అలవాటు చేస్తున్నాయి. ప్రతి సినిమాలో ఒక ఐటమ్ సాంగ్ అది పిచ్చెక్కించే రీతిలో సంగీత స్వరకల్పన ఈనాటి యువతలో ఆసక్తి రేకెత్తించే విధంగా ఉండడంతో పిల్లలు వాటిని పదేపదే పాడుతూ తమ జీవితానికి అలవాటు చేసుకుంటున్నారు.

కడారి శ్రీనివాస్
జయభేరి సీనియర్ జర్నలిస్ట్,
98489 62799
కవి రచయిత, గాయకుడు,
తెలంగాణ ఉద్యమకారుడు,
గిడుగు రామ్మూర్తి అవార్డు గ్రహీత

ప్రధానంగా ఉమ్మడి కుటుంబాల వ్యవస్థ పూర్తిగా నాశనం అయిపోయిన సందర్భంలో చిన్న కుటుంబం చింతలేని కుటుంబం అంటూ పల్లె జీవనం నుంచి నగర జీవితానికి అలవాటు పడిన నగర జీవితం పూర్తిగా నరకప్రాయంగా మారిపోతుంది. మధ్యతరగతి తల్లిదండ్రులు పిల్లలు మంచిగా చదువుకోవాలి వారి భవిష్యత్తు బాగుండాలి అనే ఉద్దేశంతో ప్రైవేట్ కాన్వెంట్ స్కూల్లో వేలకు వేలు లక్షలకు లక్షలు ఫీజులు కడుతూ భార్యాభర్తలిద్దరూ పనిచేస్తూ ఉండడం పిల్లలకు ఎక్కువ సమయం ఒంటరిగా గడపడం దీని ద్వారా పిల్లలు చెడు ఆలోచనలకు తొందరగా దారి తప్పడం అలవాటుగా మారిపోతుంది. దీనికి తోడు ప్రతి ఇంట్లో ఆండ్రాయిడ్ సెల్ ఫోన్ ఉండడం పరిపాటిగా మారిపోయింది. ఇక పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు కచ్చితంగా చరవాణి తో ముడి పడే చదువును మనం ఇప్పుడు చదువుకుంటున్నాం. కచ్చితంగా ఆండ్రాయిడ్ ఫోన్ తో పాటు దాంట్లో డేటా సౌకర్యం ఉండేలా చూసుకోవాలని పాఠశాలల్లోని ఉపాధ్యాయులే చెప్పడం మనం చూస్తున్నాం... కరోనా మహమ్మారి పుణ్యమా అని చెరవని విద్యార్థుల చేతుల్లోకి బలంగా వెళ్ళింది. ఇక తల్లిదండ్రులు పడుకున్న తరువాత పిల్లలు అదే చరవాణితో ఏం చేస్తున్నారు అని తల్లిదండ్రులు గమనించకపోవడం పిల్లలు ఎవరు ప్రాయంలోనే పూర్తిగా చెడు దారి పట్టే అలవాటుకు దగ్గరవుతున్నారు.

ముఖ్యంగా 78 ఏళ్ల ప్రజా స్వాతంత్రంలో ఇంకా కులం మతం వేరు వేరు అన్న భావనతో ఒక కులం అమ్మాయి వేరే కులం అబ్బాయిని పెళ్లి చేసుకుంటే ఓర్వలేక నేరానికి పాల్పడే తల్లిదండ్రులు కూడా లేకపోలేదు. యవ్వన ప్రాయంలో ఉన్న యువతి యువకులు ప్రేమ అంటే ఒక సాహసం ప్రేమించకపోతే మగ జన్మకు అర్థం లేదని అనుకోవడం ఇలా ఈ రకంగా ఆలోచించడం ద్వారా పూర్తిగా యువత తమ జీవితాన్ని తామే ఒక మహమ్మారి అంటూ వ్యాధుల ప్రేమ అనే జబ్బులను పడి పిల్లలు తమ జీవితాలను ముగిపాలు చేసుకుంటున్నారు. కనిపించిన తల్లిదండ్రుల గురించి కుటుంబం గురించి ఎవరు ఆలోచించే రీతిలో పిల్లలు ఆ వాతావరణం లో పెరగడం లేదు. అమ్మమ్మ కథలు నాయనమ్మ సంవత్సరాలు తాత చెప్పే ముచ్చట్లు ఇలా ఉమ్మడి కుటుంబాల్లో ఉంటే పిల్లలకు ఎదుగుదల విషయంలో విద్యాబుద్ధులతో పాటు సంస్కారం కూడా అలవాటు చేసేవారు. కానీ నేటి సమాజంలో చదువు చదువుకున్న సంస్కారం లోపించడం మనం నిత్యం చూస్తున్నాం. బాధ్యతను మరిచిపోయిన రేపటి తరం పూర్తిగా వ్యామోహం లో పడి తమ జీవితాలను తమకు తామే బలి పెట్టుకుంటున్నారు.

బాధ్యత మన అందరిదీ పిల్లలు చిన్నతనంలోనే పూర్తిగా తమ జీవితాలను ప్రేమ పేరుతో బలి చేసుకుంటుంటే ఈ సమాజం చూస్తూ మౌనంగా ఉంటుంది తప్ప దాని నివారించడానికి చర్యలు తీసుకోవడం లేదు. ముందుగా కుటుంబం ప్రధాన పాత్రను పోషించి పిల్లల మానసిక స్థితిని వాళ్ళ ప్రవర్తనను వాళ్ళ మాటలను వారి యొక్క స్కూలు బ్యాగులను కచ్చితంగా పుస్తకాలను ప్రతి వాటిని ప్రతిరోజు పరీక్షిస్తూ వాళ్లని ఓ కంట కనిపెడుతూ ఉండాలి. వాళ్ల పుట్టినరోజు వారికి సంబంధించిన ప్రత్యేకమైన రోజుల్లో వారు ఎలాంటి వస్తువులు తమ ఒంటిపై ధరిస్తున్నారో గమనిస్తూ తల్లిదండ్రులు జాగ్రత్త తీసుకోవాలి. అలాగే ట్యూషన్ లో పేరుతో ఏ సమయంలో బయటకు వెళుతున్నారు ఎవరెవరితో సెల్ ఫోన్లో మాట్లాడుతున్నారో ఎంతసేపు మాట్లాడుతున్నారో గమనిస్తూ తల్లిదండ్రులు కఠినంగా చర్య తీసుకోవాలి. పిల్లలు చెడిపోవడానికి ప్రధానంగా ఇంట్లో భార్యాభర్తలే ప్రధాన కారణం అని చెప్పవచ్చు. ఎందుకంటే పిల్లలు చదువుకుంటున్నప్పుడు తల్లిదండ్రులు ఒకరి మీద ఒకరు దుర్భాషలాడుతూ తగులాట పెట్టుకోవడం పిల్లలు వాళ్ల మనసులో బలంగా నాటుకు పోతోంది. అలా తల్లిదండ్రులు నిరంతరం పోట్లాడుకోవడం పిల్లలు వేరే ఆలోచన వైపు దృష్టి మళ్లీ ఇంట్లో ఉండడం కంటే బయటనే ఎక్కువ గడపడం అలవాటు చేసుకుంటారు. అలా కొత్త వ్యక్తులతో పరిచయం ఏర్పడి వారి మాటలకు లోబడి ఆడపిల్లలు తమ జీవితాలను బలి పెట్టుకుంటున్నారు. మరికొందరు అబ్బాయిలు నిజాయితీగా ప్రేమించి అమ్మాయి దక్కకపోవడంతో కొందరు అమ్మాయిపై దాడి చేస్తుంటే మరికొందరు తమకు తామే జీవితాన్ని బలి పెట్టుకుంటున్నారు. ఇలాంటి విషయాలను చూస్తే ఈ సమాజం ఏమైపోతుంది అన్న ఆలోచన కలిగి ఆందోళన కలుగుతుంది. జీవితం చాలా చిన్నది మానవుడిగా పుట్టడం ఇది మన అదృష్టం. మన కుటుంబాన్ని మన తల్లిదండ్రులను మన తోడబుట్టిన వారిని ప్రేమించి సమాజంలో గౌరవంగా బతకడానికి మంచిగా చదువుకొని దేశానికి సేవ చేసే ఉద్యోగం చేసే సంపాదించుకోవాలి. అలా కుదరకపోతే నచ్చిన పనిని చేసుకుంటూ నిజాయితీగా బాధ్యతతో బ్రతుకును కొనసాగిస్తూ వస్తే జీవితంలో తగినటువంటి సహచరిని సహచరు రాలు దొరుకుతుందని నమ్మకాన్ని పెట్టుకొని మంచి నడవడికను అలవాటు చేసుకోవాలి.

త్యాగధనుల పుస్తకాలను చదివే అలవాటు చేసుకోవాలి. ఎక్కువగా సెల్ఫోన్తో సోషల్ మీడియాలో పూర్తిగా నిమగ్నమైపోయే యువత ను తల్లిదండ్రులతోపాటు స్నేహితుడు కూడా వారిని హెచ్చరించాలి. ప్రేమల విషయంలో తప్పు దోవకు వెళుతున్న యువతకు బాధ్యతను గుర్తు చేస్తూ కుటుంబ బాధ్యతలను అలవాటు చేయాలి. అన్నిటికంటే ముందు ఆధ్యాత్మిక ధోరణి అలవాటు చేస్తూ ఎవ్వరికి వారు తమకు నచ్చిన ఆధ్యాత్మిక ధోరణిలో జీవితాన్ని కొనసాగిస్తే జీవితం ఆనందమే అవుతుంది. విద్యు తో పాటు వినయం వినయంతో పాటు సంస్కారం కలిగి రేపటి యువత ఈ దేశానికి వెన్నెముకగా మారాలి. ఆ విధంగా మారడానికి మనమందరం ఎవరికి వారు తమ తమ కుటుంబాల్లో సైనికులుగా పనిచేస్తూ రేపటి సమాజానికి ఈ తరాన్ని బాగుచేసే ప్రక్రియకు నడుము కడదాం.

# కరీంనగర్ కు ఆయుష్ ఆస్పత్రి

**జయభేరి, కరీంనగర్, జనవరి 9**

కరీంనగర్ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన నిరంతర కృషి ఫలితంగా కరీంనగర్‌కు 50 పడకల ఆయుష్ ఆసుపత్రి మంజూరైంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం తాజాగా పరిపాలనాపరమైన అనుమతులు మంజూరు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఉత్తర తెలంగాణలోనే ఒక ప్రధాన వైద్య హబ్‌గా కరీంనగర్ ఎదిగేందుకు ఈ నిర్ణయం దోహదపడనుంది.

ఈ ఆసుపత్రి నిర్మాణానికి మొత్తం రూ. 15 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేయగా, అందులో మొదటి విడతగా కేంద్ర ప్రభుత్వం రూ. 7.5 కోట్ల నిధులను తక్షణమే విడుదల చేసింది. అల్లోపతి మందుల వల్ల కలిగే దుష్ప్రభావాల భయంతో ఆయుర్వేదం, హోమియోపతి వైపు మొగ్గు చూపుతున్న ప్రజల ఆకాంక్షను గుర్తించిన బండి సంజయ్ , కేంద్ర ఆయుష్ మంత్రి ప్రతాప్ రావు జాదవ్ ని కలిసి ఈ ఆసుపత్రి అవశ్యకతను వివరించారు.

దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్రం, ఈ ప్రాంత అవసరాలను దృష్టిలో ఉంచుకుని గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మంజూరైన 50 పడకల ఆసుపత్రిలో వైవిధ్యభరితమైన విభాగాలను ఏర్పాటు చేయనున్నారు. కాయచికిత్సకు 20, పంచకర్మకు 10, సర్జికల్ సేవలకు 10, అలాగే ఈఎన్టీ, ప్రసూతి, స్త్రీ ఆరోగ్య సేవలకు మరో 5 పడకలను ప్రత్యేకంగా కేటాయించారు. ఇక్కడ కేవలం చికిత్సలే కాకుండా కాయకల్ప చికిత్స, యోగా, ధ్యానం, జీవనశైలి మార్పులపై కౌన్సిలింగ్ వంటి సేవలు కూడా అందుబాటులోకి రానున్నాయి. తద్వారా దీర్ఘకాలిక వ్యాధులైన బీపీ, షుగర్, ఆస్తమా, మైగ్రేన్ వంటి సమస్యలకు సహజమైన పరిష్కారాలు లభించనున్నాయి.




ఆసుపత్రి ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని కేటాయించడం, వైద్యులు , ఇతర సిబ్బందిని నియమించే బాధ్యతలను కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించింది. ఈ మేరకు కేంద్రం నుంచి అధికారిక లేఖ అందడంతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఇప్పటికే ఆయుష్ అధికారులతో చర్చలు ప్రారంభించారు.

త్వరలోనే తగిన స్థలాన్ని ఎంపిక చేసి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టనున్నారు.ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే కరీంనగర్ జిల్లా ప్రజలతో పాటు చుట్టుపక్కల ఉన్న ఉత్తర తెలంగాణ జిల్లాల ప్రజలకు ఉపశమనం లభిస్తుంది. మెడికల్ సూపరింటెండెంట్ నేతృత్వంలో సుమారు 21 మంది సెక్యూరిటీ సిబ్బందితో సహా భారీ సంఖ్యలో నర్సింగ్ స్టాఫ్, ల్యాబ్ టెక్నీషియన్లు, యోగా ట్రైనర్లు ఇక్కడ సేవలందించనున్నారు. మోదీ ప్రభుత్వం భారతీయ సాంప్రదాయ వైద్యానికి ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా కరీంనగర్‌కు ఈ ప్రాజెక్టు దక్కడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

# యాదగిరీశుడికి ధనుర్మాస వైభవం

- శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి నిత్యరాబడి రూ.15.10 లక్షలు

జయభేరి, యాదగిరిగుట్ట, జనవరి 09:



తెలంగాణ ప్రసిద్ధి క్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో ధనుర్మాసోత్సవాలు శాస్త్రోక్తంగా జరుగుతున్నాయి. శుక్రవారం తెల్లవారు జామున యాదగిరికొండపై ఉన్న ముఖ మండపం ఉత్తర భాగంలోని హాల్‌లో గోదాదేవి అమ్మవారిని వేంచింపజేసి తిరుప్పావై కార్యక్రమాన్ని అర్చకులు వేదోక్తంగా నిర్వహించారు. ధనుర్మాసోత్సవాలను పురస్కరించుకొని శ్రీగోదాదేవికి విశేష తిరువారాధన, తిరుప్పావై సేవాకాలము, శాత్తుమొరైని నిర్వహించారు. మహిళా భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారికి మంగళహారతులు ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ధనుర్మాస విశిష్టతను అర్చకులు భక్తులకు వివరించారు.

**నేటి నుంచి నిరాటోత్సవములు..**

ధనుర్మాసోత్సవాల్లో భాగంగా నేటి నుంచి ఈనెల 14వ తేదీ వరకు ఐదు రోజుల పాటు అమ్మవారికి నిరాటోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. 14వ తేదీ రాత్రి 7 గంటలకు శ్రీగోదాదేవి కల్యాణం, 15న ఉదయం ఓడి బియ్యం కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఐదు రోజుల పాటు ఉదయం అమ్మవారి ఊరేగింపు సేవ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**యాదగిరీశుడికి నిత్యపూజలు..**

శ్రీలక్ష్మినరసింహ స్వామి వారికి నేత్రపర్వంగా నిత్య పూజలు కొనసాగుతున్నాయి. శుక్రవారం తెల్లవారు జామున ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతం, అర్చనను శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనాలకు అనుమతించారు. శ్రీలక్ష్మి నరసింహస్వామి వారిని దర్శించుకున్న భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరిగిన శ్రీసుదర్శన నారసింహ హోమం,నిత్యకల్యాణం, నిత్యబ్రహ్మోత్సవం,వెండి జోడి సేవ, స్వర్ణ పుష్పార్చన, శ్రీసత్యనారాయణస్వామి వ్రత పూజలలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కొండపైన కొలువైన శ్రీపర్వతవర్ధినీ సమేత రామలింగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాతగుట్ట శ్రీలక్ష్మి నరసింహస్వామి వారిని దర్శించుకొని ఆలయంలో జరిగిన నిత్యపూజలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**శ్రీనారసింహుడి నిత్యరాబడి..**

శ్రీలక్ష్మి నరసింహస్వామి వారికి నిత్యరాబడిలో భాగంగా శుక్రవారం రూ.15,10,240 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ప్రధాన బుకింగ్ ద్వారా రూ.57,900, బ్రేక్ దర్శనం ద్వారా రూ.1,05,000, వీఐపీ దర్శనం ద్వారా రూ.1,35,000, కొండపైకి వాహన ప్రవేశం ద్వారా రూ.2,09,500, సువర్ణ పుష్పార్చన ద్వారా రూ.37,316, ప్రసాద విక్రయం ద్వారా రూ.6,70,110,కల్యాణకట్ట ద్వారా రూ.35,000తో పాటు వివిధ శాఖలు,పాతగుట్ట ఆలయం ద్వారా ఆలయం వచ్చినట్లు అధికారులు తెలిపారు.

# ఒక సంవత్సర కాలం పూర్తి అయిన శిలాపలకానికి పుట్టిన రోజు శుభాకాంక్షలు

- శుభోదయ కాలనీలో శిలాపలకానికి కేక్ కట్ చేసి విన్నూత నిరసన
- 5 సంవత్సరాల కాలంలో శుభోదయ కాలనీలో ఒక రూపాయి పని కూడా చేయని ప్రజాప్రతినిధులకు ఈ నిరసన అంకిత
- శిలాపలకం పెట్టి ఈ రోజుకి సంవత్సర కాలం పూర్తి అయిన ఒక పని కూడా పూర్తి చేయని వైనం
- పేరుకే శిలాపలకాలు.. పనులు మాత్రం శూన్యం
- శిలాపలకాలు పెట్టి ప్రజలను మభ్య పెట్టకండి.. త్వరగా పనులు పూర్తి చేయండి
- ముందు పెట్టిన శిలాపలకాల పనులు పూర్తి చేసి మళ్ళీ కొత్త శిలాపలకలు పెట్టండి... మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి



జయభేరి, శేరిలింగంపల్లి :

శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ శుభోదయ కాలనీలో ఒక సంవత్సరం కాలం పూర్తి అయిన శిలాపలకానికి కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి వినూత్న నిరసన తెలియచేసిన మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి. మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ.. 5 సంవత్సరాల కాలంలో శుభోదయ కాలనీలో ఒక రూపాయి పని కూడా చేయని ప్రజాప్రతినిధులకు ఈ నిరసన అంకిత అని, శిలాపలకం పెట్టి ఈ రోజుకి సంవత్సర కాలం పూర్తి అయిన ఒక పని కూడా పూర్తి చేయని వైనం అని,పేరుకే శిలాపలకాలు ..పనులు మాత్రం శూన్యం.. అని, ఎమ్మెల్యే ఇలాంటి శిలాపలకాలు ఎన్ని ఉన్నాయో వాటి మీద దృష్టి పెట్టండి.. అని, శిలాపలకాలు పెట్టి ప్రజలను మభ్య పెట్టకండి..త్వరగా పనులు పూర్తి చేయండి.. అని, ముందు పెట్టిన శిలాపలకాల పనులు పూర్తి చేసి మళ్ళీ కొత్త శిలాపలకలు పెట్టండి ఎమ్మెల్యే అని డిమాండ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎం.డి సలీం, చందర్ రావు, ప్రమోద్, అనంత రెడ్డి, మల్లేష్,ఎం.డి ఫయస్,శభనా,సునీత తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్,పంచాయతీల్లో దివ్యాంగులకు కోఆప్షన్ అవకాశం ఇవ్వాలి

- కొణిదల నరేష్

జయభేరి, యాదాద్రి భువనగిరి :

గ్రామపంచాయతీ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులతో ఏర్పాటుకానున్న పాలకవర్గంలో దివ్యాంగులకు స్థానం కల్పించాలని దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొణిదల నరేష్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మున్సిపల్, గ్రామపంచాయతీల్లో 5 శాతం రిజర్వేషన్ పాటిస్తూ దివ్యాంగులను కోఆప్షన్ మెంబర్లుగా నియమించాలని అన్నారు. ఇలా నియమితులయ్యే కోఆప్షన్ మెంబర్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలను దివ్యాంగులకు చేరవేసే వారధిగా పనిచేస్తారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, చత్తీస్ గఢ్, కేరళ రాష్ట్రాల్లో ఈ విధానం అమల్లో ఉందని గుర్తుచేస్తూ,తెలంగాణ రాష్ట్రంలోనూ దివ్యాంగులకు ప్రజాపాలనలో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ రాష్ట్ర సర్కారుపై బీఆర్ఎస్, బీజేపీ సమరం

- మున్సిపల్ సమస్యలపై ధర్నా, రాస్తారోకో : కర్రె వెంకటయ్య, పాపట్ల నరహరి, కర్రె ప్రవీణ్ ధ్వజం

జయభేరి, యాదగిరిగుట్ట, జనవరి 09 :



యాదగిరిగుట్ట మున్సిపాలిటీ సమస్యలపై బిఆర్ఎస్,బిజెపి పార్టీలు ఉమ్మడిగా ఆందోళనకు దిగాయి. బిఆర్ఎస్ నాయకులు కర్రె వెంకటయ్య,పాపట్ల నరహరి బిజెపి నాయకులు కర్రె ప్రవీణ్ సారథ్యంలో యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉభయ పార్టీల శ్రేణులు బైఠాయించాయి. రాస్తారోకో నిర్వహించి కాంగ్రెస్ పైన విమర్శలు గుప్పించాయి.

ఈ సందర్భంగా ఉభయ పార్టీల నేతలు మీడియాతో మాట్లాడుతూ యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల కల్పనపై కాంగ్రెస్ పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. గత రాత్రి ఎస్సీ కాలనీ నుంచి ఒక దేవస్థానం ఉద్యోగి బైక్ పై వెళ్తూ అర్ధాంతరంగా రోడ్డు పనులు అగిపోయి ఏర్పడిన గుండలో పడిపోయాడని ప్రమాద సంఘటనను వివరించారు. గత ప్రభుత్వం ఐదు కోట్ల రూపాయలతో పనులు చేపట్టగా నష్టపరిహారం కోసం ఒక ప్లాటు యజమాని కోర్టుకు వెళ్లడంతో పనులు ఆగిపోయాయని తెలిపారు. ముఖ్యంగా రోడ్డు మార్గ మధ్యంలో మోరీ పనులు అగిపోయి గుంట ఏర్పడిందని... దీంతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిందని, స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కూడా రెండు మార్లు ఈ మార్గాన్ని పరిశీలించి పనులు పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. తక్షణమే ఎమ్మెల్యే స్పందించి పనులు పూర్తి చేయించాలని వారు డిమాండ్ చేశారు. ఎస్సీ కాలనీ ప్రజలు ప్రతిరోజు పడుతున్న ప్రయాణ ఇబ్బందులు ప్రభుత్వానికి పట్టడం లేదా అని కర్రె వెంకటయ్య, పాపట్ల నరహరి, కర్రె ప్రవీణ్ ప్రశ్నించారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీ సమస్యలపై ఉభయం పార్టీలు ఏకమై ఆందోళన చేయటం.. ఎన్నికలవేళ అందరినీ ఆకర్షించింది.

ఈ ఆందోళన కార్యక్రమంలో కోల వెంకటేష్, వాసం రమేష్ బిట్టు కుమార్, భానుచందర్, సురేష్, అజయ్, భాస్కర్ పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ కాలనీ కి రహదారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి

- కాలనిలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలం
- నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

జయభేరి, నరసరావుపేట :



నరసరావుపేట మండలం ఉప్పలపాడు గ్రామపంచాయతీ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీలో రూ.85 లక్షల నిధులతో నిర్మించిన తారు రోడ్డు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల రహదారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.

గడిచిన ఐదేళ్లలో పేద ప్రజలకు సొంతింటి కల నెరవేరుస్తామని హామీలు ఇచ్చిన అప్పటి ప్రభుత్వం కేవలం సెంట్ స్థలం ఇచ్చి బాధ్యత వదిలేసిందని విమర్శించారు. ఆయా కాలనీల్లో రోడ్లు, విద్యుత్తు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని తెలిపారు. ఉమ్మడి కూటమి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్టీఆర్ కాలనీలో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ముఖ్యంగా తాగునీరు, విద్యుత్తు వంటి అవసరమైన సదుపాయాలు,, చిన్నారుల కొరకు అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, కాలనీ ప్రజల ఆరోగ్యం సంరక్షణ కొరకు గ్రామీణ ఆరోగ్య కేంద్రం, కాలనిలో అంతర్గత మట్టి రోడ్లను సీసీ రోడ్లుగా అభివృద్ధి చేయడం వంటి సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే డా. చదలవాడ అరవింద్ బాబు తెలిపారు.

# ఆర్టీసీ డిపో నూతన మేనేజర్ ఎమ్మెల్యేకు సన్మానం



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ ను ఆర్టీసీ డిపో నూతన మేనేజర్ విజయకుమారి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్టీసీ వారికి పలు సూచనలు చేశారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. ప్రభుత్వం మహాలక్ష్మి పథకం అమలు చేస్తున్నందున మహిళా ప్రయాణికుల పట్ల సిబ్బంది మర్యాదగా నడుచుకునే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మైనంపల్లి 60వ జన్మదిన వేడుకలు

జయభేరి, మల్కాజ్ గిరి :

కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు 60వ జన్మదిన వేడుకలు ఆనంద్బాగ్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకుడు సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మైనంపల్లి హనుమంతరావు గారి సతీమణి మైనంపల్లి వాణి హాజరయ్యారు. కార్యక్రమానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# స్థానిక ప్రగతి పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం

జయభేరి, ఆదిలాబాద్ :

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం లోని స్థానిక ప్రగతి పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు వంటకాలు ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రతియేటా విభిన్న కార్యక్రమాలతో విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయడంలో భాగంగా ఈ సంవత్సరం ఫుడ్ ఫెస్టివల్‌ను చిన్నారులు నోరూరించే రుచులతో వంటలు చేశారు. తల్లిదండ్రుల సహకారంతో చేసిన ఈ వంటకాలను దాదాపు వంద రకాల పిండివంటలు స్కూల్‌లో ప్రదర్శించగా.టీచర్లు వారిని అభినందించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఆహారపు అలవాట్లు, ఆరోగ్య సూత్రాలను తెలియజేసేందుకు ఈ ఫెస్ట్ దోహదపడిరదని స్కూల్ ప్రిన్సిపాల్ ప్రవీణ్ తెలిపారు. ముఖ్య అతిధిగా ఇచ్చోడా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జెలై జకు ఉపసర్పంచ్ లోక శిరీష్ రెడ్డి,మాజీ ఎంపిపి నిమ్మల ప్రితం రెడ్డి మాజీ ఎంపిటిసి నిమ్మల శివారెడ్డి హాజరుయ్యారు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆరోగ్యానికి హాని కలిగించే పదార్థాల పట్ల పిల్లలకు అవగాహనా ఈ కార్యక్రమం తోడ్పదుతుందని అన్నారు. చదువు, విలువలతో పాటు ప్రతియేటా ఏదొక శాస్త్రీయ దృక్పథంతో కూడిన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ విద్యార్థులను చైతన్యం చేసేందుకు కృషి చేస్తున్నారాని వాటికి టీచర్లు, సిబ్బంది సహకారం కూడా ఎనలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సురకంటి వనమాల వెంకట్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ కాసారం ప్రవీణ్, వైస్ ప్రిన్సిపాల్ ఏనుగు మంజుల, నిజాముద్దీన్, రాధ, కావేరి, ఆసన, సునీత, నందిని, కావేరి, లాస్య, రమ్య, గంగోత్రి, అక్షయా, సృజన, లక్ష్మి, సంజన, సవిత, రచన, స్వాతి, రాజు, పాఠశాల పిఈటి అల్లం సాయికిరణ్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులు సమస్యలు పరిష్కారం కాకపోతే ఫోరాటం

- ఎంప్లాయిస్ యూనియన్ నేతలు



జయభేరి, యాదగిరిగుట్ట, జనవరి 09:

ఆర్టీసీ కార్మికుల సమస్యలపై వచ్చే నెలలో ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని ఏఐటియుసి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శులు బాసాని వెంకటయ్య,ఎస్. మంగ, రీజియన్ కార్యదర్శి ఎన్ఆర్సీ రాజు తెలిపారు. శుక్రవారం యాదగిరిగుట్ట డిపో ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక సీపీఐ కార్యాలయ ఆవరణలో ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సమస్యలపై ఎంప్లాయిస్ యూనియన్ నిరంతరం పోరాడుతూనే ఉందని,తమతో కలిసి వచ్చిన సంఘాలతో జేఏసీ ఏర్పాటు చేసి వచ్చే నెలలోనే ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. యూనియన్ సభ్యులంతా కార్మిక వర్గాన్ని చైతన్యపర్చాలని,రీజియన్ కమిటీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. అనంతరం ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు గోరేటీ రాములు, తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చెక్క వెంకటేష్ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల హక్కుల కోసం జరిగే పోరాటంలో అనునిత్యం అండగా నిలబడి పూర్తిగా సహకరిస్తామని తెలిపారు. ఈనెల 18న జరిగే సీపీఐ వందేళ్ల వేడుకలో కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి సోకం వెంకన్న,రంగా శ్రీనివాస్, సురంభ,తిరుపతి రెడ్డి,మధు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఉచిత నోట్ బుక్స్ పంపిణి



జయభేరి, షాద్ నగర్, జనవరి 09 :

ఫరూక్ నగర్ ఉన్నత పాఠశాలలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ ఆధ్వర్యంలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గందే సురేష్ మాట్లాడుతూ.... జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో 25000 నోట్ బుక్స్ షాద్ నగర్ ఆర్యవైశ్య వ్యాపారస్తుల ఆర్థిక సాయంతో నిర్వహించడం జరుగుతుందని అన్నారు మేము కూడా ఇదే పాఠశాలలో చదివి ఈ విధంగా సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో బుక్స్ కమిటీకి ఆర్థికంగా సహకరించిన నాగిళ్ల భవాని ప్రసాద్ ఫరూక్నగర్ మండలాధ్యక్షులు బుక్స్ కమిటీ చైర్మన్ ఎల్కుర్తి నారాయణ, బుక్స్ కమిటీ కో కన్వీనర్ మండల మాజీ అధ్యక్షులు అనుమారి మురళీధర్, సామాజిక కార్యకర్త యువజన సంఘం కోశాధికారి నీల రవీందర్, మండల కోశాధికారి యశ్వంత్ రాజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి రాజశేఖర్ రెడ్డి, పాఠశాల పూర్వ విద్యార్థి మిట్ట రమేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గోదాదేవికి ఒడిబియ్యం కార్యక్రమం

జయభేరి, దేవరకొండ :

దేవరకొండ లోని వాసవి మహిళలు అమ్మ వార్లకు ప్రతి నెల ఒడి బియ్యం సమర్పించాలని ఒక మంచి సంకల్పంతో ఆలంపల్లి దీపిక ఆధ్వర్యంలో 14 మంది మహిళ భక్తులు గ్రూపుగా ఏర్పడి అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించుకోవడం కొరకు గ్రూప్ ఏర్పాటు చేసుకున్నారు. ఒడిబియ్యం సమర్పించే కార్యక్రమంలో భాగంగా దేవరకొండ గరుడాద్రి వెంకటేశ్వర స్వామి ఆలయంలో గోదాదేవి అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించినారు. ఈ కార్యక్రమం లో ఆలంపల్లి దీపిక, పసుపుల ధనలక్ష్మి, నీల సంధ్యారాణి,సముద్రాల సత్య శ్రీవాణి,వాస గిరిజ, నేలంటి శ్రీలత, పందిరి ఇందిరా, గోవిందు జ్యోతి, బెల్దే నాగమణి, అర్థం శ్రీలక్ష్మి, నేలంటి సంధ్య, నూనె శ్రీవిద్య, షీలా స్వప్న, నాళ్ల రజిత తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ హ్యాక్‌ఫెస్ట్ 3.0 ఘన ప్రారంభం

- దేశవ్యాప్తంగా యువ ఆవిష్కర్తలకు సాంకేతిక వేదిక




**జయభేరి, మేడ్చల్ :**

సిఎంఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న “CMR HACKFEST 3.0” జాతీయ స్థాయి హ్యాకథాన్ కార్యక్రమం జనవరి 9వ తేదీన ఘనంగా ప్రారంభమైంది. దేశవ్యాప్తంగా 20 రాష్ట్రాల నుంచి 188 బృందాలు, 900కు పైగా యువ ఆవిష్కర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఈ హ్యాక్‌ఫెస్ట్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఎంఆర్ జీఐ (CMRGI) గ్రూప్స్ చైర్మన్ గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, హ్యాక్‌ఫెస్ట్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ హ్యాకథాన్ హ్యాక్‌ఫెస్ట్ వంటి వేదికలు విద్యార్థుల్లో ఉన్న ల్ ఆవిష్కరణ శక్తిని వెలికితీసేందుకు అత్యంత అవసరమని, దేశ భవిష్యత్తును నిర్మించేది యువతే అన్నారు. విద్యార్థులు రూపొందించే ఆలోచనలు, పరిష్కారాలే రేపటి భారతదేశాన్ని దిశానిర్దేశం చేస్తాయి. సమస్యలను గుర్తించి, సాంకేతిక పరిష్కారాలను రూపొందించే దృక్పథం మీలో పెరగాలి,” అని విద్యార్థులను ప్రోత్సహించారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎంఆర్ జిఐ (CMRGI CEO) అభినవ్ రెడ్డి, డైరెక్టర్ మేజర్ డా. వి.ఎన్.నారాయణ, ప్రిన్సిపాల్ డా. ఎ.శేషు, డీన్ (అకాడెమిక్స్) డా. దేవదాసు, CEER హెచ్‌ఓడి బి. సురేష్ రామ్ తో పాటు వివిధ విభాగాల డీన్లు, హెచ్‌ఓడీలు మరియు CEER ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హ్యాక్‌ఫెస్ట్ యొక్క ముఖ్య లక్ష్యాలు, పోటీ విధానం మరియు ప్రధాన థీమ్‌లైన ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (IoT), జెనరేటివ్ ఏఐ, రోబోటిక్స్ & డ్రోన్స్, పునరుత్పాదక ఇంధన వనరులు, హెల్త్‌కేర్ టెక్నాలజీలు, స్మార్ట్ సిటీస్, సైబర్ సెక్యూరిటీ తదితర అంశాలపై పాల్గొనేవారికి వివరణ ఇవ్వబడింది.

ఈ హ్యాక్‌ఫెస్ట్ యువతకు ఇన్నోవేషన్, స్టార్టప్ సంస్కృతి, టీమ్‌వర్క్, నాయకత్వం వంటి నైపుణ్యాలను పెంపొందించే గొప్ప వేదికగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు.

రెండు రోజుల పాటు జరిగే ఈ పోటీలో విద్యార్థులు వాస్తవ ప్రపంచ సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను రూపొందించనున్నారు.




# క్రీడల ద్వారా శారీరక దృఢత్వం మానసిక ఉల్లాసం

- కొత్తపేట 2వ వార్డు మెంబర్ అల్లే ప్రవళిక సంతోష్ కుమార్
- సొంత ఖర్చులతో క్రీడాకారులకు బ్యాట్ ల పంపిణీ

**జయభేరి, షాద్ నగర్, జనవరి 09 :**

క్రీడలతో శారీరక దృఢత్వం,మానసిక ఉల్లసం కలుగుంతుంగని కొత్తపేట 2 వ వార్డు మెంబర్ అల్లే ప్రవళిక సంతోష్ కుమార్ అన్నారు.శుక్రవారం కేశంపేట మండలంలోని కొత్తపేట గ్రామంలో కేపీఎల్ 7 అట్టహాసంగా ప్రారంభించారు..ఈ సందర్భంగా వార్డు మెంబర్ అల్లే ప్రవళిక సంతోష్ గరుడ టీం కు తన సొంత ఖర్చులతో క్రీడాకారులకు బ్యాట్ లను పంపిణీ చేశారు..ఈ సందర్భంగా ప్రవళిక సంతోష్ కుమార్ మాట్లాడుతూ....ఎల్లప్పుడు క్రీడాకారులకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత ఆటలపై మక్కువ పెంచుకోవాలని,చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు..మత్తుకు బానిస కావద్దని పేర్కొన్నారు..క్రీడాకారులకు తన సహాయ సహకారాలు అందించడంలో ముందుంటానని తెలియజేశారు.

# దేవరకొండ డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్



**జయభేరి, దేవరకొండ :**

జెడ్పిబిహెచ్ఎస్ గ్రౌండ్ నందు నేనావత్ అభిలాష్ నాయక్ ఆధ్వర్యంలో వారి సౌజన్యంతో దేవరకొండ డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంటును MLA నేనావత్ బాలు నాయక్ సతీమణి జ్యోతి నేనావత్ అభిలాష్ నాయక్ క్రీడాకారులతో కలసి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించినారు. అనంతరం MLA మాట్లాడుతూ దేవరకొండ డివిజన్ పరిధిలో ఉన్న క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలి తీయడానికే టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు క్రీడాకారుల అభివృద్ధికి ఎప్పుడూ అండగా ఉంటానని ఇండోర్ అవుట్ డోర్ స్టేడియాలను నిర్మాణంలోకి తీసుకొస్తానని క్రీడాకారులందరూ క్రీడ స్ఫూర్తితో ఆడాలని అన్నారు ప్రతి ఒక్క క్రీడాకారికి బెస్ట్ ఆఫ్ లక్ తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు NVT, అల్లంపల్లి నరసింహ జాన్ యాదవ్ DSP శ్రీనివాస్ ముఖమల్ల వెంకటయ్య గౌడ్ MA సిరాజ్ ఖాన్ శ్రీశైలం యాదవ్ డాక్టర్ వేణుధర్ రెడ్డి వెంకటేష్ గౌడ్ పున్న వెంకటేష్ శ్రీనివాస్ యాదవ్ పవన్ కుమార్ దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ గౌడ్ ఉమా మహేష్ రాపోలు నిరంజన్ అమర్ వైయస్ కరుణాకర్ తాళ్ల సురేష్ శేఖర్ శరత్ రాంసింగ్ V ఆంజనేయులు బొడిగ వెంకటేష్ క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ




**జయభేరి, కొండమల్లేపల్లి :**

స్థానిక సోలిడార్ తెలంగాణ బదిరుల ఆశ్రమ పాఠశాలకు కె.ఎం.పి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో జి సాదానందం ఆర్థిక సహకారంతో విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం క్రీడా దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు మాట్లాడుతూ సోలిడార్ తెలంగాణ బదిలీల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు వివిధ క్రీడలలో ప్రతిభావంతులై ఉత్తమ అవార్డులు పొందిన సందర్భాలు ఉన్నాయి అన్నారు.ఇలాంటి విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో క్రీడా దుస్తులను పంపిణీ చేశామన్నారు. ఈ సందర్భంగా క్రీడా దుస్తుల దాత జై మారుతి బెంగళూరు బేకరీ నిర్వాహకులు జి సదానందం ని పాఠశాల నిర్వాహకులు అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కెఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు ఏరుకొండ రాము,కూన భానుచందర్, పాఠశాల నిర్వాహకులు దార్ల భాస్కర్, భూతరాజు భరత్ కుమార్, నాగార్జున రెడ్డి, నెల్లికంటి గోపి,వసుకుల పరమేష్, లచ్చిరాం, సురేష్, చంద్రయ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన ఎంజేపీ విద్యార్థి




**జయభేరి, కొండమల్లేపల్లి :**

తెలంగాణ క్రీడా ప్రాంగణం మనోహరాబాద్, మెదక్ జిల్లాలో జరిగిన 10వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ సబ్ జూనియర్ పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభని కనుపరచి హర్యానా రాష్టంలో సంస్కారం యూనివర్సిటీ పాటోడాలో ఈ నెల 09 నుండి 12 వరకు జరుగబోయే 38వ జాతీయ సాఫ్ట్ బాల్ సబ్ జూనియర్ ఛాంపియన్ షిప్ పోటీలకు MJPTBCWRS(B) కొల్లిముంతల్ పహాడ్ చెందిన బి. సాయి తేజ 9వ తరగతి ఎంపిక అయిన సందర్బంగా ఎంజేపీటీబిసి సొసైటీ కార్యదర్శి సైదులు డిప్యూటీ కార్యదర్శి చక్రవర్తి రీజినల్ కోఆర్డినేటర్ స్వప్న ,పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.సాగర్ శుభాకాంక్షలు తెలిపారు. NIS సాఫ్ట్ బాల్ కోచ్ దాసరి పృథ్వి రాజ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ సంజీవయ్య డిప్యూటీ వార్డెన్ ఎల్లప్ప వ్యాయమ ఉపాధ్యాయులు నాగేంద్రబాబు, రమేష్ ఉపాధ్యాయ బృందం పాల్గొని అభినందనలు తెలియజేసినారు.




# వివేకానందుడి మాట ఏబీవీపీ బాట

**జయభేరి, కొండమల్లేపల్లి :**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కొండమల్లి నగర శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163వ జయంతి పురస్కరించుకొని స్థానిక కళాశాలలో సెమినార్ నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో రాష్ట్ర హాస్టల్స్ కో కన్వీనర్ యలమల గోపీచంద్ మాట్లాడుతూ.. నేటి యువతకు స్వామి వివేకానంద ఆలోచనలు, సేవ భావం, దేశ భక్తి, ఆత్మవిశ్వాసం, ధర్మం ,జ్ఞానం ఇవే నూతన భారత నిర్మాణానికి అవసరమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి పర్వతం దినేష్ ,విద్యార్థి నాయకులు చరణ్, చిరు, అంజి తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి ముగ్గుల పోటీలు




**జయభేరి, చందంపేట :**

జెడ్ పి హెచ్ ఎస్ చందంపేట యందు శుక్రవారం నాడు విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భముగా బహుమతి ప్రధాన కార్యక్రమములో జిహెచ్ఎం లీలారాణి మాట్లాడుతూ ముగ్గులు మన తెలుగువారి సంస్కృతికి చిహ్నమని ముగ్గులు వారి మెదళ్లకు పదును పెడతాయని క్రిమి కీటకాలకు ఆహారంగా ఉంటుందని మన సంతోషాలకు సాంప్రదాయాలకు నెలవే కాకుండా ప్రతి ఒక్కరి జీవితాలలో ఆనందం ప్రతిబిమిస్తుందని ఈ సంక్రాంతి పండగ రైతుల ఇళ్లల్లో దాన్య సంపదలను నింపుతుందని పండగ ప్రాశస్త్యాన్ని వివరించారు. తదుపరి గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం చంద్రశేఖర్ గోవిందు కొండయ్య జోసెఫ్ చౌదరి రామచంద్రు ఎల్ మధు విజయ వెంకట్ సంధ్యారాణి మొదలగు వారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# కళాశాలలో ముగ్గుల పోటీలు



**జయభేరి, దేవరకొండ :**

మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ దేవరకొండలో డబ్ల్యూ ఈ సి సెల్ (ఉమెన్స్ ఎంపవర్మెంట్ సెల్) ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఆసక్తితో ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి చేతుల మీదుగా ప్రథమ ద్వితీయ ప్రోత్సాహక బహుమతి అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులను సృజనాత్మకతను వెలిగితే దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని చదువుతోపాటు ఆటలలో పాటలలో సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా ముందుండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి కోటయ్య అకాడమిక్ కోఆర్డినేటర్ సి. లింగమయ్య కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ జి లింగారెడ్డి, డాక్టర్ కె పృథు , డాక్టర్ కె డాక్టర్ ఎం ప్రభాకర్, డాక్టర్ వి మకట్లాల్, డబ్ల్యూ ఈ సి సెల్ కోఆర్డినేటర్ క్రాంతి, మెంబర్ నర్మదా తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలుర గిరిజన సంక్షేమ

# కళాశాలలో నాణ్యతలేని బియ్యం

- సన్న బియ్యం ఇస్తున్నామని అబద్దాల హామీలు ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- విద్యాశాఖకు మంత్రి కేటాయించకపోవడం సిగ్గుచేటు
- ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్




**జయభేరి, షాద్ నగర్, జనవరి 09 :**

షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ బాలుర గిరిజన సంక్షేమ కళాశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యత అత్యంత దారుణంగా మారిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ తీవ్రంగా విమర్శించారు. విద్యార్థులకు అందించాల్సిన భోజనంలో నూకలు, రాళ్లు కలిసిన బియ్యం ఇస్తూ ప్రభుత్వ యంత్రాంగం వారి ఆరోగ్యంతో బహిరంగంగా చెలగాటం ఆడుతోందని ఆయన మండిపడ్డారు.శుక్రవారం హైదరాబాద్ రోడ్డు సమీపంలో ఉన్న ప్రభుత్వ గిరిజన బాలుర కళాశాలను ఏఐఎస్ఎఫ్ నేతలు సందర్శించి అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. విద్యార్థులను అడిగి తెలుసుకోగా, నెలల తరబడి నాసిరకమైన నూకల బియ్యమే అందిస్తున్నట్లు వారు వాపోయారు. ఈ కళాశాలలో చదువుతున్న ఓ విద్యార్థి మాట్లాడుతూ...140 మంది విద్యార్థులు ఇక్కడ చదువుకుంటున్నాం. నాసిరకమైన నూకల బియ్యం కారణంగా ఆరోగ్యం దెబ్బతింటోంది. చదువుపై ఏకాగ్రత తగ్గిపోతోందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా ఆకాష్ నాయక్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ ప్రకటనలకే పరిమితమవుతుందని, కానీ క్షేత్రస్థాయిలో మాత్రం గిరిజన కళాశాలల్లో నాణ్యతలేని, తినలేని ఆహారాన్ని విద్యార్థుల ముందుకు నెట్టుతోందని మండిపడ్డారు. రెండు సంవత్సరాలు గడిచినా విద్యాశాఖకు మంత్రి నియమించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వామిక నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.

## మాట ఇస్తున్నా..!

# నాగులపల్లి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా...

- పాలమూరు ఎంపీ డీకే అరుణకు వినతి పత్రం అందించిన ఉప సర్పంచ్ సుమన్ గౌడ్ (కిరణ్)
- నూతన సీసీ రోడ్డులు, ఐమాక్స్ లైట్లు మంజూరు చేస్తా.. పాలమూరు ఎంపీ డీకే అరుణ




**జయభేరి, షాద్ నగర్, జనవరి 09 :**

మాట ఇస్తున్నా నాగులపల్లి గ్రామానికి అన్ని విధాలుగా అభివృద్ధికి సహకారం అందిస్తానన్న పాలమూరు ఎంపీ డీకే అరుణ. రంగారెడ్డి జిల్లా ఫరూక్ మండలం నాగులపల్లి గ్రామ సర్పంచ్ రాధిక గ్రామంలోని పలు అభివృద్ధి పనుల గురించి ఉప సర్పంచ్ సుమన్ గౌడ్ (కిరణ్)వార్డు సభ్యులతో చర్చించి గ్రామానికి కావలసిన నూతన సీసీ రోడ్లు, లైట్లు, 1 నుండి 8 వ వార్డులలో బోరు మోటారు వంటి పలు అంశాలు వినతి పత్రంలో పొందుపరచి ఎంపీ దృష్టికి తీసుకువెళ్ళమని అన్నారు. ఈ సందర్భంగా నాగులపల్లి గ్రామ ఉప సర్పంచ్ సుమన్ గౌడ్ గురువారం డీకే అరుణను కలిసి వినతి పత్రంలో పొందు పరిచిన అన్ని అభివృద్ధి పనులను గురించి ఎంపీకి వివరించారు.

నాగులపల్లి అభివృద్ధికి కట్టుబడి ఉంటా...

నాగులపల్లి గ్రామ ప్రజల అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానన్న ఎంపీ అరుణ. గ్రామములో నూతన సీసీ రోడ్లు, ఐమాక్స్ లైట్లు, బోర్ వంటివి నా నిధుల నుంచి మంజూరు చేసి గ్రామ ప్రజలకు అండగా ఉంటా అన్నారు. బిజెపి ఉప సర్పంచ్ సుమన్ గౌడ్ (కిరణ్) సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజల కొరకు తాను ఎల్లవేళలా పనిచేయడానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని ఆమె అన్నారు. అనంతరం డీకే అరుణకు కిరణ్ శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# ఖాళీ స్థలం.. సమస్యలకు నిలయం

- ఖాళీ ప్లాట్లలో పెరుకుపోతున్న చెత్త
- అవస్థలు పడుతున్న ప్రజలు..



**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ సర్కిల్ పరిధి గుండ్లపోచంపల్లి డివిజన్ లోని పలు కాలనిలలో జనావాసాల మధ్య ఉన్న ఖాళీ స్థలాలు పరిసరాల పరిశుభ్రతకు ఆటంకంగా మారుతున్నాయి. పిచ్చిమొక్కలు, ముళ్ల పొదలు, పరిసర ప్రాంతాల ప్రజలు పారవేస్తున్న వ్యర్థాలతో అపరిశుభ్రతకు నిలయంగా మారుతున్నాయి. పిచ్చి మొక్కలు, కంపచెట్లు, చెత్తదిబ్బల తో ఖాళీ స్థలలు అధ్వానంగా తయారయ్యాయి. డివిజన్ పరిదిలోని అయోధ్య కమల నగర్ కాలనీలో రోజుల తరబడి చెత్తను తరలించకపోవడంతో దోమల ఉత్పత్తి కేంద్రాలుగా ఎలుకలు, పంది కొక్కులు, పందులు, విషపురుగులకు ఆవాసాలుగా మారాయి. నివాసాల మధ్య ఇలా ఉన్న ఖాళీ స్థలాలతో పక్కన నివసించే ప్రజలకు అసౌకర్యంగా ఉంది. ఉదయం దుర్వాసన, సాయంత్రం నుంచి దోమల బెడదతో ఇబ్బంది పడుతున్నట్లు ప్రజలు వాపోతున్నారు. ఇళ్ల మధ్య ఉన్న ఖాళీ స్థలాలు ఎలాంటి కంచె లేకపోవడంతో స్థానికులు చెత్త చెదారం, ఇతర వ్యర్థాలు పడేస్తుండడంతో అవి కాస్త చెత్త దిబ్బలుగా ఏర్పడి దుర్వాసన వెదజల్లుతున్నాయని, దీని ద్వారా శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నామని సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చెత్తదిబ్బలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. సాధారణంగా అధికారులు ఖాళీ స్థలాలు గుర్తించి, వాటిపై పన్నులు వసూలు చేయాల్సి ఉంది. అపరిశుభ్రత ఉంటే శుభ్రం చేయించాలి. పిచ్చి మొక్కలు, చెట్లు పెరగకుండా యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలి. పందులు, ఎలుకలు, విషపురుగులు చేరకుండా చుట్టూ కంచె ఏర్పాటు తదితర చర్యలు తీసుకోవాలి. ఇరుగుపొరుగువారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఆ స్థలాల యజమానులపై ఉంది. ఇవేవీ పట్టించుకోని స్థల యజమానులకు నోటీసులిచ్చి, స్పందించకపోతే అధికారులే వాటిని శుభ్రం చేసి, దానికి అయ్యే ఖర్చును యజమానుల నుంచి వసూలు చేసి తాము ఎదుర్కొంటున్న సమస్యలను తొలగించాలని కోరుతున్నారు.

# తెలంగాణ అండర్17 వాలీబాల్ జట్టు కోచ్ గా గోపాల్ యాదవ్



జయభేరి, మేడ్చల్ :

పూడూర్‌కిష్టాపూర్ డివిజన్ పరిధి పూడూర్ గ్రామానికి చెందిన ఇటబోయిన గోపాల్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర అండర్ 17 వాలీబాల్ జట్టు కోచ్ గా నియమితులయ్యారు. ఈ నెల 17 నుండి 19 వరకు కర్ణాటకలో రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే పోటీల్లో తెలంగాణ అండర్ 17 వాలీబాల్ జట్టు పాల్గొననుండగా జట్టు కోచ్ గా గోపాల్ యాదవ్ ను నియమిస్తున్నట్లు తెలంగాణ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణారావు ప్రకటించారు. ఈ సందర్భంగా గ్రామానికి పేరు తీసుకువచ్చిన గోపాల్ యాదవ్ ను గ్రామస్తులు, నాయకులు అభినందించారు. కాగా ఉమ్మడి మేడ్చల్ మండలంలో ఉత్తమ వాలీబాల్ క్రీడాకారుడిగా పేరుగాంచిన గోపాల్ యాదవ్ 2012లో అండర్ 17 రంగారెడ్డి జిల్లా జట్టు సభ్యుడిగా, 2014 16 లో యూత్ నేషనల్ క్రీడాకారుడిగా, 201719 వరకు జేఎన్టీయూహెచ్ జట్టు తరపున, 2020లో జాతీయ స్థాయి టోర్నీలో,2022లో సీనియర్ అంతర్ జిల్లా పోటీల్లో రంగారెడ్డి జిల్లా జట్టు తరుపున ప్రాతినిధ్యం వహించాడు. 202123 వరకు మైసమ్మగూడలోని ఎమ్మార్ఐటీఎస్ కళాశాల పీడీగా పనిచేసిన గోపాల్ యాదవ్ గత సంవత్సరం 2025లో రంగారెడ్డి జిల్లా సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ మహిళల జట్టుకు అసిస్టెంట్ కోచ్ గా వ్యవహరించాడు.

**లోపించిన పారిశుధ్యం..**

లక్ష కన్నా తక్కువ జనాభా ఉన్న జోనల్ అవార్డు క్యాటగిరీలో గతంలో గుండ్లపోచంపల్లి డివిజన్ కు సౌత్‌జోన్ క్లీనెస్ట్ సిటీ అవార్డు లభించిన పలు కాలనిలలో పారిశుధ్యం పరిస్థితి మాత్రం ఎక్కడ చేసిన గొంగళి అక్కడే అనే విధంగా ఉంది. ఖాళీ జాగా కనిపిస్తేచాలు కొన్నిరోజుల్లోనే చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. ఇళ్ల మధ్య ఖాళీ స్థలం ఉందా. వేయండి చెత్త అనే ధోరణి కనిపిస్తోంది. గతంలో గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీకి కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు ఇచ్చినా మున్సిపాలిటీలో కొందరు తమ ధోరణి మార్చుకోలేక పోతున్నారు. ఏదైతే ఏమైతదిలే అన్నట్లు ఇంటిపక్కన ఉన్న ఖాళీ స్థలాలను చెత్త కుప్పలుగా మార్చేస్తున్నారు. ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కవర్లు కుప్పలుకుప్పలుగా దర్శనమిస్తున్నాయి. అక్కడక్కడ కాలనీల్లో చెట్ల మధ్య చెత్త ఇరుక్కోవడంతో పాటు మురుగుతో కంపు కొడుతోంది. దాంతో ఈగలు, దోమల బెడదకూడా ఎక్కువవుతోంది. చెత్త వాహనాలు బస్తీల్లో తిరుగుతున్నా వాటిలో చెత్త వేయకుండా కొందరు ఆరుబయటే వేస్తున్నారు. చెత్త కవర్లను పందులు, కుక్కలు ఆవాసంగా మార్చుకుంటున్నాయి. దింతో కాలనీలో చెత్త పెరుకుతుంది.

# భారత సంస్కృతి సంప్రదాయలకు ప్రతీక సంక్రాంతి

- సంస్కృతి గ్లోబల్ స్కూల్లో ఘనంగా సంక్రాంతి వేడుకలు



జయభేరి, పరవాడ:

పరవాడ మండలంలో ఉన్న సంస్కృతి గ్లోబల్ స్కూల్ నందు ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బంతిపూలు,చెరకు గడలు,బసవన్నరైతు, గోడలకు వేలాడే పతంగులు, బొమ్మలకొలువు, ఇంద్రధనస్సు లాంటి రంగుల ముగ్గులు, సంప్రదాయపు గొబ్బెమ్మలు, పూల దండాలుతో అలంకరించి సంక్రాంతి ముందుగానే వచ్చేసిందా అనే విదంగా చిన్నారులు సంక్రాంతి వేడుకలను జరుపుకొన్నారు.ఈ వేడుకలో హరిదాసు, బసవన్న, బుడబుక్కల జంగం వేషధారణలతో సందడి చేసారు మరియు సంప్రదాయం ఉట్టిపట్టే వస్త్రధారణతో ఆడపిల్లల నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా పాఠశాల ప్రిన్సిపాల్ సీతాలక్ష్మి మాట్లాడుతూ కష్టం ఇచ్చే ఫలితం దాని నుండి వచ్చే ఆనందము ఎలా ఉంటుందో తెలియజేప్పే ఈ సంక్రాంతి మన సంస్కృతి సంప్రదాయలను తెలియజేస్తుందని తెలుపుతూ.. చిన్నరులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంను చక్కగా నిర్వహించిన పూజిత, లీలా ఇతర ఉపాధ్యాయులకు, పాల్గొన్నా చిన్నారులకు అభినందనలు తెలిపారు.



## సంక్రాంతి ముగ్గుల పోటీలు

జయభేరి, మేడ్చల్ :

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మేడ్చల్ మాజీ కో అప్షన్ సభ్యుడు ఆకిటి నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ సర్కిల్ లోని కెఎల్ఆర్ వెంచర్ శివాజీ విగ్రహం వద్ద సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు నవీన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ ఎమ్మెల్యే మాజీ మంత్రి చమకూర మల్లారెడ్డి విచ్చేస్తున్నారని మేడ్చల్ డివిజన్ మహిళలు ఈ ముగ్గుల పోటీలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# శిథిలమైన రహదారులకు వెంటనే మరమ్మతుల చర్యలు చేపట్టాలి

- ప్రయాణ రోడ్లు దెబ్బతినడంతో గోగ్గోలు పెడుతున్న పరవాడ పరిసర ప్రాంత ప్రజలు
- ప్రభుత్వం రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని గని శెట్టి డిమాండ్



జయభేరి, పరవాడ:

పరవాడ మండల కేంద్రమైన పరవాడ మండల పరిషత్ కార్యాలయ జంక్షన్ లో శిధిలమైన రోడ్ల నిర్మాణం చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ లంకెలపాలెం, పరవాడ మండల పరిషత్ కార్యాలయం జంక్షన్, సబ్ స్టేషన్ జంక్షన్, సినిమా హాల్ జంక్షన్ రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని బొగ్గు లారీలు అధిక లోడ్లతో ప్రయాణించడం వలన రోడ్లు ధ్వంసం అవుతున్నాయని అన్నారు. వెంటనే ప్రభుత్వం రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని గని శెట్టి డిమాండ్ చేశారు. ద్విచక్ర వాహనదారులు, బొగ్గు లారీలు ఈ గాతల్లో పడి అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నయని అనేకమంది గాయాలకు గురవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఎంతో అట్టహాసంగా గోతులు పూర్చే కార్యక్రమం పరవాడలోని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపట్టిన ఫలితం శూన్యం అన్నారు. ముఖ్యమంత్రి ప్రారంభించిన చోటే ఈ రకంగా రోడ్లు ఉంటే మరి రాష్ట్రంలో రోడ్లు పరిస్థితి ఏ రకంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చన్నారు. లంకెలపాలెం సబ్బవరం రోడ్డు, పరవాడ రోడ్డు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ మార్గం గుండా హిందూజా బొగ్గు లారీలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీను, గోపి, వరలక్ష్మి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సబర్మతి రివర్‌ఫ్రంట్ నమూనాను అధ్యయనం చేసిన జీహెచ్ఎంసీ బృందం

- మూసీ నది పునరుజ్జీవనంకు స్ఫూర్తిగా సబర్మతి రివర్‌ఫ్రంట్ నమూనా



జయభేరి, హైదరాబాద్ :

నగర నదీ పరివాహక తీరాన్ని పర్యాటకంగా అభివృద్ధికి ఉత్తమ విధానాలు, నమూనాలను అవగాహన చేసుకునే ఉద్దేశంతో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) కార్పొరేటర్ల బృందం స్టడీ టూర్ లో భాగంగా గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లోని సబర్మతి రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టును సందర్శించింది. మేయర్ గద్వాల్ విజయలక్ష్మి నేతృత్వంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్ల బృందం పర్యటించిన కార్యక్రమంలో 124 అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (ఏఎంసీ) ప్రజాపతి విజయ్, సబర్మతి రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎస్ఆర్ఎఫ్‌డీసీఎల్) ప్రతినిధులు ప్రాజెక్టు రూపకల్పన, ప్రణాళిక, అమలు విధానాలను జీహెచ్ఎంసీ బృందానికి వివరించారు.

## చెన్నపార్శ్య శతకం


ఆ.వె. ఆర్ష కవిగ ఎన్నో ఆధ్యాత్మ గ్రంథాలు
అందజేసినారు సుందరముగ
మోక్ష మార్గమెఱిగి మోహమ్ము వీడితి
చిత్స్వరూపు గొలుచు చెన్నపార్శ్య !

ఆ.వె. పరమపురుషుడొ సెగె పండిత స్నేహమ్ము
బ్రహ్మ విదుని జేరి బ్రహ్మ మెఱుగ
పూర్వజన్మలోన పుణ్యంబు జేసితి
చిత్స్వరూపు గొలుచు చెన్నపార్శ్య!

ఆ.వె. ఋషి ప్రభాకరుల అభీష్ట మేమోగాని
వేదాజ్ఞాన మేము మొదముగాను
మీరాలోసగినారు మిక్కిలి ప్రేమతో
చిత్స్వరూపు గొలుచు చెన్నపార్శ్య!

ఆ.వె. మీరు గురువు నాకు, మిత్రులే మొదటగా
శ్రేయమెంతో కలిగె స్నేహమునను
కలిపినాడు లోక కళ్యాణకారుండు
చిత్స్వరూపు గొలుచు చెన్నపార్శ్య!

ఆ.వె. ఉపనిషత్తులన్న ఉత్తేజితులజేయు
సత్యమెఱుక జేసి సాగుచుండ
ధీరులగుచు వీని దెల్పినవారలు
చిత్స్వరూపు గొలుచు చెన్నపార్శ్య!



జక్కని వేంకటరాజం
సిరిసిల్ల. 94400 21734



## ప్రాథమిక పాఠశాలలో ఆరోగ్య పరీక్షలు తనిఖీ

జయభేరి, పరవాడ:

మండల కేంద్రం అయ్యిన పరవాడ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల బాలికల హైస్కూలు, అంగనవాడి కేంద్రాలలో జరుగుతున్న ఆరోగ్య పరీక్షలు తనిఖీలో భాగంగా గురువారం స్టేట్ ఐ.టీ పర్సన్ శ్రీనివాస్, డాక్టర్. సాహితీ ప్రియా,మేనేజర్, ప్రోగ్రాం ఆఫీసర్ డా.ఎస్తేరు రాణిలు సందర్శించి ఆర్.బి ఎస్.కె కార్యక్రమం ఎలా జరుగుతున్నది పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంతమంది పిల్లల్ని ఆరోగ్య పరీక్షలు చేసినవి,ఎంతమంది ఆన్ లైన్ చేశారు అని పరిశీలించడం జరిగినది.ఈ కార్యక్రమంలో డాక్టర్. జయశ్రీ కరిష్మా, పి. హెచ్.ఎన్. జానకి రామన్, హెల్త్ సూపర్వైజర్స్ ఎమ్మెస్ ప్రసాద్ పి.వి రత్నం, ఎం.ఎల్.హెచ్. పి. తేజస్విని, పాఠశాల సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆశలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులకు యూనిఫాం పంపిణీ



జయభేరి, తుర్కపల్లి, జనవరి 09 :

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం అంగన్వాడి విద్యార్థులకు యూనిఫాం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లెంకల గీతారెడ్డి అంగన్వాడీ కేంద్రంలో భోజనం యొక్క నాణ్యతను పరిశీలించారు. తల్లులకు పోషకాహారం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోతు భూలి వీరన్న, ఉప సర్పంచ్ మల్లె బోయిన హేమలత, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, అంగన్వాడీ టీచర్ తునికి సులోచన, ఆయా కోట మాధవి, గర్భిణీలు ,బాలింతలు విద్యార్థులు భవిత ,అనూష, రమాదేవి, మహేశ్వరి, మౌనిక పాల్గొన్నారు

## మల్కాపూర్ లో ఉచిత వైద్య శిబిరం



జయభేరి, తుర్కపల్లి, జనవరి 09 :

తుర్కపల్లి మండలం మల్కాపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ సోన్నాయిల రఘు, ఉప సర్పంచ్ ఆకుల బాలయ్య ఆధ్వర్యంలో మెడిసిటీ హాస్పిటల్ మేడ్చల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ల బృందం గ్రామస్తులకు వివిధ రకాల టెస్టులను ఉచితంగా నిర్వహించి, మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, గ్రామస్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం**

తుర్కపల్లి మండలం మల్కాపురం గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణ వద్ద మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ సోన్నాయిల రఘు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు



జయభేరి, తుర్కపల్లి, జనవరి 09 :

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో సంక్రాంతి సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రతిభ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సంస్కృతి సాంప్రదాయాల నిలయంగా పండగలను జరుపుకోవడం అందులో భాగంగా విద్యార్థులకు సంక్రాంతి పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లావణ్య, రామలీల శైలజ, రాజేశ్వరి, కల్పన, శిరీష, స్వీటీ రెడ్డి, కవిత, నవనీత ,విద్యార్థినీ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ములకలపల్లిలో ఉచిత దంత వైద్య శిబిరం



జయభేరి, తుర్కపల్లి, జనవరి 09 :

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం కరుణ దంత వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య, కోడలు డాక్టర్ సునీత ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి దంత సమస్యలు ఉన్న పిల్లలకు ఉచితంగా వైద్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ బానోతు బులి వీరన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజూషారాణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఉచిత వైద్యాన్ని అందించినందుకు డాక్టర్ చెన్న కిష్టయ్య, డాక్టర్ సునీత కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుడు బాలయ్య, నాయకులు బాలు యాదవ్, బిజీ మోల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# 'మన శంకరవరప్రసాద్‌గారు'కు స్పెషల్ ప్రీమియర్స్...

మెగాస్టార్ చిరంజీవి హీరోగా, హిట్ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన భారీ చిత్రం 'మన శంకరవరప్రసాద్‌గారు'పై అంచనాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. పక్కా ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ సినిమాలో స్టార్ హీరోయిన్ నయనతార కథానాయికగా నటిస్తుండగా, విక్టరీ వెంకటేష్ మరో కీలక పాత్రలో కనిపించనుండటం సినిమాపై ప్రత్యేక ఆసక్తిని పెంచుతోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌తో పాటు పాటలు కూడా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా నిలుస్తున్నాయి. మెగాస్టార్‌ను అనిల్ రావిపూడి స్టైల్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో చూడబోతున్నామన్న ఉత్సాహంతో అభిమానులు ఈ సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. అన్ని హంగులు పూర్తి చేసుకున్న 'మన శంకరవరప్రసాద్‌గారు' సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో సినిమాకు సంబంధించిన రిలీజ్ ఏర్పాట్లకు వేగం పెరిగింది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. స్పెషల్ ప్రీమియర్ షోలను నిర్వహించడంతో పాటు టికెట్ ధరలు పెంచుకునేందుకు అనుమతి ఇచ్చింది. రిలీజ్‌కు ఒక్కరోజు ముందు, అంటే జనవరి 11న ఈ మెగా మూవీకి స్పెషల్ ప్రీమియర్స్ నిర్వహించనున్నారు. ఈ షోలకు టికెట్ ధరను జీఎస్టీతో కలిపి రూ.500గా నిర్ణయించారు. రాత్రి 8 గంటల నుంచి 10 గంటల మధ్య ఈ ప్రీమియర్ షోలను ప్రదర్శించాల్సి ఉంటుంది. అలాగే జనవరి 12 నుంచి పది రోజుల పాటు టికెట్ ధరలు పెంచుకునేందుకు కూడా ఏపీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ కాలంలో సింగిల్ స్క్రీన్లలో టికెట్ ధరను జీఎస్టీతో కలిపి రూ.100 వరకు, మల్టీప్లెక్సుల్లో జీఎస్టీతో కలిపి రూ.125 వరకు పెంచుకునే అవకాశం కల్పించింది. అంతేకాదు, రోజుకు ఐదు షోలు ప్రదర్శించుకునేందుకు కూడా అనుమతి ఇవ్వడం గమనార్హం. దీంతో సంక్రాంతి సీజన్‌లో ఈ సినిమా థియేటర్లలో భారీ సందడి చేయడం ఖాయమని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అర్చన సమర్పణలో షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో కేథరిన్ థ్రెసా, అభినవ్ గోమఠం, సచిన్ ఖేడ్కర్, శరత్ సక్సేనా, హర్షవర్ధన్, రఘుబాబు తదితరులు కీలక పాత్రలు పోషించారు. భీమ్స్ సంగీతం అందించగా, ఇప్పటికే విడుదలైన పాటలు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన తెచ్చుకుంటున్నాయి.

# గంగా ఘాట్‌లపై పోరాటాలు



ఓ వైపు సినిమాను షూట్ చేస్తూ.. మరోవైపు పబ్లిసిటీని కూడా కానిచ్చేస్తుంటారు మన మేకర్స్ అంతా. కానీ ఈ విషయంలో రాజమౌళి రూటే సపరేటు. ఒక్క ప్రమోషనల్ ఈవెంట్‌తో సినిమాకు ఎక్కడలేని హైప్‌ని తీసుకొచ్చేసి, ఇక ఏమాత్రం హడావిడి చేయకుండా సైలెంట్‌గా షూటింగ్ కానిచ్చేస్తున్నారు రాజమౌళి. ప్రస్తుతం హైదరాబాద్ ఆర్‌ఎఫ్‌సీలో 'రాజమౌళి వారణాసి' షూటింగ్ చడీచప్పుడూ లేకుండా జరిగిపోతున్నది. దీనికోసం 50కోట్ల భారీ వ్యయంతో వారణాసి సెట్‌ని నిర్మించారు. గంగా ఘాట్‌లు, ఆలయాలు, నదీ తీరాలు, పురాతన నగర శిల్పకళ.. ఇవన్నీ అచ్చుగుద్దినట్టు, నిజంగా కాశీనే తలపించేలా ఈ సెట్‌ని నిర్మించారు. భారతీయ సినీ చరిత్రలో నిర్మించిన అత్యంత ఖరీదైన సెట్‌లలో ఇది ఒకటిగా నిలుస్తుందని మేకర్స్ చెబుతున్నారు. ఈ సెట్‌లో వారణాసి నేపథ్యంలో సాగే హై ఓల్టేజ్ యాక్షన్ సీన్స్ తీస్తున్నారట రాజమౌళి. ఇందులో 'రుద్ర'గా మహేశ్‌బాబు నటిస్తున్న విషయం తెలిసిందే. ఆయనతోపాటు ప్రకాశ్‌రాజ్ కూడా షూటింగ్‌లో పాల్గొంటున్నారట. రాజమౌళి మార్క్ యాక్షన్ డిజైన్‌తో విజువల్ గ్రాండియర్‌గా ఈ సీన్స్ ఉంటాయని చెబుతున్నారు. ప్రియాంకచోప్రా కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రతినాయకుడి పాత్ర పోషిస్తున్న విషయం విదితమే. కేఎల్ నారాయణ, కార్తికేయ నిర్మిస్తున్న ఈ భారీ పాన్‌ఇండియా సినిమాకు ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

# నెట్టింట గత్తరలేపుతున్న బ్యూటీ..



రెండు తెలుగు రాష్ట్రాల్లో బుల్లితెర ప్రేక్షకులకు ఇష్టమైన ముద్దుగుమ్మ. సీరియల్స్ ద్వారా జనాలను ఆకట్టుకున్న ఈ బ్యూటీ.. సహజ సౌందర్యం.. తన నటనతో ఆడియన్స్ హృదయాలను గెలుచుకుంది. తెలుగులో ఆమె చేసిన సీరియల్స్ మంచి రెస్పాన్స్ అందుకున్నాయి. ఇప్పుడు సీరియల్స్‌కు దూరంగా ఉంటున్న ఈ సొగసరి.. సినిమాల్లో కథానాయికగా అవకాశాలు అందుకుంటుంది. నటనకు ప్రాధాన్యత ఉన్న కథలు ఎంచుకుంటూ నటిగా ప్రశంసలు అందుకుంటుంది. అలాగే ఇటు సోషల్ మీడియాలో గ్లామర్ ఫోటో షూట్లతో రచ్చ చేస్తుంది. తాజాగా ఈ వయ్యారి షేర్ చేసిన ఫోటోస్ ఇప్పుడు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. తనే సీరియల్ బ్యూటీ నవ్య స్వామి. నవ్య స్వామి.. తెలుగు సుపరిచితమైన పేరు. కర్ణాటకకు చెందిన ఈ అమ్మడు.. మైసూరులో 1990 మార్చి 17న జన్మించింది. మైసూర్ రోటరీ వెస్ట్ స్కూల్లో చదువుకున్న ఈ అమ్మడు.. బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ చేసింది. ఆ తర్వాత మోడల్ గా కెరీర్ స్టార్ట్ చేసిన ఈ అమ్మడు.. కన్నడలో పలు సీరియల్స్ చేసింది. ఆ త్రవాత నాపేరు మీనాక్షి సీరియల్ ద్వారా తెలుగులో పాపులర్ అయ్యింది. అలాగే ఆమె కథ సీరియల్‌తో మంచి గుర్తింపు తెచ్చుకుంది. సీరియల్స్ ద్వారా జనాల్లో మంచి ఫేమ్ సంపాదించుకున్న ఈ బ్యూటీ నెమ్మదిగా సినిమాల్లో అవకాశాలు అందుకుంది. ఇంటింటి రామాయణం, బుట్టబొమ్మ, రావణాసుర వంటి సినిమాల్లో కీలకపాత్రలు పోషించి ఆకట్టుకుంది. ప్రస్తుతం సీరియల్స్ చేయకుండా కేవలం సినిమాలపైనే ఫోకస్ పెట్టిన ఈ అమ్మడు.. అటు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంది. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ అలరిస్తుంది.

# మోడ్రన్ డ్రెస్‌లో బిగ్‌బాస్ బ్యూటీ..



బిగ్ బాస్ తెలుగు రియాలిటీ షో ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్నవారిలో ప్రియాంక జైన్ ఒకరు. మౌనరాగం వంటి సీరియల్స్ లో నటించి ఫేమస్ అయిన ఈ బ్యూటీ బిగ్‌బాస్ తెలుగు సీజన్ 7 లో కంటెస్టెంట్ గా ఎంట్రీ ఇచ్చింది బిగ్ బాస్ కప్పు గెలవకపోయినా తన ఆట, మాటతీరుతో బుల్లితెర ఆడియెన్స్ మనసులు గెల్చుకుంది ప్రియాంక. ఇక హౌస్ నుంచి బయటకు వచ్చాక పలు టీవీ షోస్, ప్రోగ్రామ్స్ లో సందడి చేస్తోందీ అందాల తార. సోషల్ మీడియాలో ప్రియాంకకు ఫుల్ క్రేజ్ ఉంది. ఆమె షేర్ చేసే ఫొటోలు, వీడియోలకు నెటిజన్ల నుంచి మంచి స్పందన వస్తుంటుంది తాజాగా తన్ ఇన్ స్టా గ్రామ్ లో కొన్ని బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేసింది ప్రియాంక. అందులో ఆమె గ్రీన్ కలర్ మోడ్రన్ డ్రెస్సులో తళుక్కుమంది ఇదే సందర్భంగా భుజంపై తాబేలు పెట్టుకొని ఫొటోలకు పోజులిచ్చింది ప్రియాంక. దీంతో ఈ ఫొటోలు ఇప్పుడు నెట్టింట బాగా వైరల్ గా మారాయి. ప్రియాంక ఫొటోలను చూసిన నెటిజన్లు భిన్న రకాలుగా స్పందిస్తున్నారు. మేడమ్ రూటే సపరేటు.. తాబేలుతో పోజులివ్వడం వేరే లెవెల్ అంటూ కామెంట్స్ పెడుతున్నారు.

# 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'లో సర్‌ప్రైజ్ ఎలిమెంట్ ఉంది..

మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వంలో, సుధాకర్ చెరుకూరి ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. డింపుల్ హయతి, ఆషిక రంగనాథ్ కథానాయికలుగా నటించిన ఈ చిత్రం, ఇప్పటికే టీజర్, ట్రైలర్, పాటలతో హ్యూజ్ బజ్‌ను సృష్టించింది. ఈ సినిమా జనవరి 13న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ డింపుల్ హయతి, ఆషికా రంగనాథ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు. ఆషిక రంగనాథ్ మాట్లాడుతూ.. డైరెక్టర్ కిషోర్ తిరుమలతో ముందు ఒక ప్రాజెక్ట్ చేయాలని అనుకున్నాం. కానీ కొన్ని కారణాల వలన ఇది కుదరలేదు. తర్వాత 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' కథ చెప్పారు. కథ విన్నప్పుడే ఇందులో మోడ్రన్ గర్ల్ పాత్ర చేయాలని అనుకున్నాను. ఆయన కూడా అదే పాత్రకి అనుకున్నానని చెప్పారు. నా సామిరంగతో పోల్చుకుంటే ఇది కంప్లీట్ గా డిఫరెంట్ క్యారెక్టర్. ఖచ్చితంగా నా కెరీర్ లో చాలా కొత్తగా వుంటుంది. ఇందులో నా పాత్ర పేరు మానస శెట్టి. ఇప్పుడున్న అమ్మాయిలు రిలేట్ అయ్యే క్యారెక్టర్. రవితేజ ఎనర్జీని మ్యాచ్ చేయడం చాలా కష్టం. అందులోనూ నాకు తెలుగు అంతగా రాదు. అయితే డైరెక్టర్ చాలా సపోర్ట్ చేశారు. ఆయన చాలా సెన్సిబుల్ డైరెక్టర్. మా పాత్రలని చాలా జాగ్రత్తగా డిజైన్ చేశారు. కాస్ట్యూమ్స్ విషయంలో కూడా చాలా కేర్ తీసుకున్నారు. డైరెక్టర్ నా క్యారెక్టర్ చాలా అందంగా చూపించారు. కమర్షియల్ సినిమాల్లో హీరోల పాత్రల్లో ఎలాంటి తప్పులు కనిపించవు. కాకపోతే ఇప్పుడు కథల్లో చాలా మార్పులు వస్తున్నాయి. ప్రతి క్యారెక్టర్ లో ఏదో ఒక తప్పు, లేదా లోపం వుంటుంది. అలాంటి పాత్రలని చూడటానికి ఆడియన్స్ ఆసక్తి చుపిస్తున్నారు. ఇప్పుడున్న రిలేషన్షిప్స్ లో చాలా కాన్ఫ్లిక్ట్స్ వున్నాయి. అలాంటి అంశాలని దర్శకుడు అద్భుతంగా అందరూ రిలేట్ అయ్యేలా హ్యాండిల్ చేశారు. రవితేజ అద్భుతమైన పెర్ఫార్మర్. ఫన్ ఎమోషన్ అద్భుతంగా పండించారు. ఆయనతో కలసి పని చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. 'ఇందులో సత్య నా పీఏ క్యారెక్టర్ లో కనిపిస్తారు. అది చాలా మంచి నవ్వులు పంచే క్యారెక్టర్. రవితేజ, సునీల్, వెన్నెల కిషోర్, సత్య అందరూ కూడా అద్భుతమైన కామెడీ టైమింగ్ వున్న నటులు. వాళ్ళ టైమింగ్ ని మ్యాచ్ చేయడం ఛాలెంజ్ గా అనిపించింది. నా ప్రతి సినిమా డిఫరెంట్ గా వుండాలని అనుకుంటాను, ఈ సినిమా చూసిన తర్వాత ఆడియన్స్ ఖచ్చితంగా కొత్తదనం ఫీలౌతారు. సుధాకర్ చెరుకూరి ఈ సినిమాని చాలా గ్రాండ్ గా నిర్మించారు. అన్ని రకాలుగా సపోర్ట్ చేశారు. ఈ సినిమా కోసం స్పెయిన్ లో షూట్ చేశాం. సినిమా విజువల్ గా చాలా రిచ్ గా వుంటుంది. ఇందులో మాస్ సాంగ్ చేసినప్పుడు చిరంజీవి సెట్స్ లోకి రావడం మెమరబుల్ ఎక్స్‌పీరియన్స్. ప్రస్తుతం విశ్వంభర, సర్దార్ 2 చిత్రాలు చేస్తున్నాను. అలాగే 'అది నా పిల్లరా' అనే మరో సినిమా చేస్తున్నాను. కెరీర్ బిగినింగ్ లోనే బిగ్ స్టార్స్ తో కలిసి పని చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను' అని పేర్కొంది. ఇక మరో హీరోయిన్ డింపుల్ హయతి మాట్లాడుతూ..' డైరెక్టర్ కిషోర్ తిరుమల ఈ కథ చెప్పాగానే నచ్చింది. ఈ కథ వినగానే ఇందులో వైఫ్ క్యారెక్టర్ బాలామణి పాత్ర చేయాలని అనుకున్నాను. ఎందుకంటే అప్పటికే రవితేజ సినిమాలో ఒక మోడరన్ అమ్మాయి పాత్ర చేశాను. బాలామణి పాత్ర అయితే నాకు కొత్తగా వుంటుందనిపించింది. డైరెక్టర్ కూడా బాలామణి పాత్ర కోసమే అనుకోవడం ఆనందంగా అనిపించింది. కథ చెప్పిన తర్వాత ఇందులో హీరో రవితేజ అని చెప్పడం ఇంకా ఆనందాన్ని ఇచ్చింది. రవితేజతో ఇది నా రెండో సినిమా. ఆయన వర్క్ చేయడం



ఎప్పుడూ ఆనందంగా వుంటుంది. క్యారెక్టర్ కి తగ్గట్టు కలర్స్ ఎంచుకోవడం జరిగింది. అలాగే పాటల్లో మంచి కలర్ ఫుల్ కాస్ట్యూమ్స్ కనిపిస్తాయి. విజువల్స్ అన్నీ వైబ్రెంట్ గా వుంటాయి. అమ్మాయిలందరూ రిలేట్ అవుతారు. ఈ సినిమాలో ఒక సర్ప్రైజ్ ఎలిమెంట్ వుంది. అది మీరు సినిమాలోనే చూడాలి. డైరెక్టర్ గారు ప్రతిది నటించి చూపిస్తారు. ఇందులో మా ఇద్దరి పర్ఫార్మెన్స్ ఎనర్జిటిక్ గా వుంటుంది. ఈ మూవీ జర్నీలో నేను ఆషిక చాలా మంచి ఫ్రెండ్స్ అయ్యాం. మా మధ్య మంచి బాండింగ్ వుంది. నేను చిన్నప్పటి నుంచి సంక్రాంతి చెన్నై లో గ్రాండ్ పేరెంట్స్ తో కలసి సెలబ్రేట్ చేసుకుంటాను' అని అంది.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**